నేటి కందం- నేటికి అందం

తీరుగ కన్నకలలు-సా
కారము జేయగ ప్రణాళికా సంఘమ్మున్
ధీరులతో,జ్ఞానులతో
భారత దేశంబు ప్రీతి ప్రారంభించెన్!!

(15-3-1950 ప్రణాళికా సంఘం ప్రారంభం)

-రాధశ్రీ
సెల్:9494481210



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

చట్టసభలో సభ్యుల
సస్పెన్షన్ కొత్త కాదు
అక్రమమో సక్రమమో
అదెప్పుడు పోనేపోదు
ప్రభుత్వాలు ఏవైనా
ప్రతిపక్షులే లక్ష్యం
గతంనుండి నేటిదాకా
గడిచే చరితే సాక్ష్యం

-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ శనివారం 15-3-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:174 పేజీలు:6 వెల: రూ.1/-

## కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేపై.. గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు



సిమ్లా, మార్చి 14: కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో ఆయన గాయపడ్డారు. దీంతో హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. నిందితులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే బాంబర్ ఠాకూర్ తన నివాస ప్రాంగణంలో కూర్చొన్నారు.

కాగా, సాయుధులైన నలుగురు వ్యక్తులు కాంగ్రెస్ నేత ఠాకూర్ నివాసంలోకి చొరబడ్డారు. ఆయనతోపాటు వ్యక్తిగత భద్రతా సిబ్బందిపై 12 రౌండ్ల కాల్పులు జరిపారు.

ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయారు. కాలికి బుల్లెట్ గాయమైన ఠాకూర్‌ను సిమ్లాలోని ఐజీఎంసీకి తరలించి చికిత్స అందిస్తున్నారు.

మరోవైపు హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు ఈ కాల్పుల సంఘటనపై స్పందించారు. గాయపడిన మాజీ ఎమ్మెల్యే బాంబర్ ఠాకూర్‌తో మాట్లాడినట్లు చెప్పారు. ఆయనకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. అలాగే కాల్పులు జరిపిన నిందితులను అరెస్ట్ చేసేందుకు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

కాగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాంగ్రెస్ నేత ఠాకూర్ అధికార నివాన ప్రాంగణంలోని సీసీటీవీలో రికార్డైన ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం రావాలి

**-రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్ మార్చి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పకుండా బిఆర్ఎస్ దానికి నిన్న ధర్నాలు చేయడం నియోజకవర్గాల్లో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.ఇది హాస్యాస్పదమన, ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం రావాలన్నారు. చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి సభకు అధిపతి స్పీకర్ అటువంటి స్పీకర్ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమన్నారు. గౌరవ స్పీకర్ మీకు మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే అవును మీది కాదు అని మాట్లాడుతూ కనీసం నన్ను సంప్రదించలేదు చెప్పుకోవడానికి అవకాశం కూడా ఇవ్వలేదు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఇవన్నీ గమనిస్తున్న బిఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదన్నారు. సభలో ఏవిధంగా ఉండాలి సభ వేదిక పై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నార న్నారు.ఇది ప్రజలు గమనించాలి సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయిఉదాహరణకు అబద్ధం అనడానికి కూడా విలు లేదు సత్యదూరం అనాలిశాసన సభలో కొన్ని అంశాలు ఉన్నప్పుడు సభ మీ ఒక్కడిదా అంటే ఆయన శాసన సభకు అధిపతి అందులోనె అర్థం ఉందిదళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు.ఇదే బిఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించారు భర్తరఫ్ చేశారుప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా..ఇటువంటి మాటలు వద్దు ఇటువంటి నిరసనలు బిఆర్ఎస్ కి మంచిది కాదని పొన్నమ హితవు పలికారు.

## రంగుల హరివిల్లు.. ఇంటింటా హోలీ సందడి

**-ఆడిపాడిన యువతీ, యువకులు**
**-అంబరాన్నంటిన వేడుకలు**
**-హైదరాబాద్‌లో ఘనంగా సంబురాలు**
**-రంగుల్లో మునిగి తేలిన యువత**
**-సంబురాల్లో పాలుపంచుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్**
**-దప్పుకొట్టి దరువేసిన జగ్గారెడ్డి**
**-మాస్ స్టెప్స్‌తో ఆకట్టుకున్న మల్లారెడ్డి**



హైదరాబాద్, మార్చి 14: హోలీ సంబురాలు ఆంబరాన్నింటి తాకాయి. శుక్రవారం ఉదయం నుంచి దేశవిదేశాలతోపాటు తెలంగాణలో యువతి, యువకులు రంగుల్లో మునిగి తేలారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ.. దేశ వ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. విదేశాల్లో ఉండే భారతీయులు కూడా హోలీ పండుగను జరుపుకున్నారు. హైదరాబాద్‌తోపాటు ముంబయి, కోల్‌కత్తా, చెన్నై, న్యూఢిల్లీ, లక్నో, వారణాసి తదితర ప్రాంతాల్లో హోలీ సంబురాలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ నగర వ్యాప్తంగా హోలీ వేడుకలను యువకులు ఉత్సహంగా నిర్వహించారు. సప్తవర్ణాల్లో కుర్రకారు హుషారుగా పాటలు పాడుతూ డ్యాన్స్ చేశారు. ఒకరికి ఒకరు ముఖానికి సహజ సిద్ధమైన రంగులు అద్దుకుని కేరింతలు కొట్టారు. చిన్నా పెద్దా తేడాలేకుండా అందరూ హోలీ వేడుకల్లో మునిగి తేలారు. గల్లీ గల్లీలో హోలీ సంబురాలు అంబరాన్ని అంటాయి. పలు చోట్ల హోలీ ఈవెంట్స్ సైతం ఏర్పాటు చేశారు. డీజే సాంగ్స్ , రెయిన్ డ్యాన్స్ తో కుర్రకారు ఉర్రూతలు ఊగారు.

### హైదరాబాద్‌లో ఆంక్షల మధ్య హోలీ

ఒక వైపు రంజాన్ మాస శుక్రవారం.. మరో వైపు ఇదే రోజు హోలీ కావడంతో పోలీసులు ఆంక్షలు విధించారు. ప్రధానంగా చార్మినర్, ఉత్తర భారతదేశం నివాసులు అధికంగా ఉన్న బేగం బజార్ తదితర ప్రాంతాల్లో ఆంక్షలు కఠినతరం చేశారు. భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినా ఆంక్షల నడుమ హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి గల్లీలోనూ చిన్నారులు, యువత, పెద్దలు సైతం హోలీ సంబురాల్లో పాల్గొని రంగులు పూసుకున్నారు. చార్మినర్, కోఠి, బేగంబజార్ తదితర ప్రాంతాల్లో ఉదయం నుంచి చిన్నపిల్లలు, యువత రోడ్లపైకి ఉత్సహంగా రంగులు చల్లుకున్నారు. అలాగే అమీర్‌పేట, ఎర్రగడ్డ, బాలానగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, పటాన్‌చెరు, గచ్చిబౌళి, కొండాపూర్, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో హోలీ సంబురాలు అంబరాన్ని తాకాయి.

### కేంద్ర మంత్రి సంజయ్ కేరింతలు

కరీంనగర్ బీజేపీ జిల్లా కార్యాలయం ఎదుట హోలీ సంబురాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ముఖ్య కార్యకర్తలు, కార్యకర్తలు అభిమానులతో కలిసి రంగుల్లో మునిగి తేలారు. యువత కేరింతలతో ఆయన గొంతు కలిపారు. ఆయనతోపాటు కార్యకర్తలు, నాయకులు ఫుల్ జోష్‌గా రంగుల్లో మునిగి తేలారు. ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో దేశ వ్యాప్తంగా హోలీ పండుగను వైభవోపేతంగా జరుపుకుంటున్నారన్నారు. ఎల్లప్పుడు హిందూ సమాజం ఒకే తాటిపై ఉండాలని ఆకాంక్షించారు.

### డప్పు కొట్టి డ్యాన్స్ చేసిన జగ్గారెడ్డి

హోలీ సందర్భంగా అందరి కళ్లు జగ్గారెడ్డిపై పడుతుంది. సంగారెడ్డిలో



హోలీ సంబురాల్లో జగ్గారెడ్డి ప్రత్యేక ఆకర్షణగా కనిపించారు. కాంగ్రెస్ సీనియర్ నేత, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సంగారెడ్డి పట్టణంలో రామ్ నగర్ కాలనీలో తన చిన్న నాటి మిత్రులతో కలిసి కాముని దహన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన చిన్నప్పటి దోస్తులతో కాసేపు ముచ్చటించిన తర్వాత కాముని దహనం ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దప్పు కొడుతూ.. డ్యాన్స్ చేస్తూ అక్కడ ఉన్న వాళ్లందరిని ఉత్సాహపరిచాడు.

### సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో హోలీ సంబరాలు

సంగారెడ్డి జిల్లా పోలీసు గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన హోలీ కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పాల్గొని అధికారులకు సిబ్బందికి రంగులు పూసి, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రంగుల హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలని సూచించారు.

### మల్లారెడ్డి మాస్ డ్యాన్స్..

హోలీ పండుగ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి బోయిన్‌పల్లిలోని వారి నివాసంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫ్యామిలీ మెంబర్స్, పిల్లలతో కలిసి రంగులు చల్లుకుంటూ ఎంజాయ్ చేశారు. ఈ సందర్భంగా తన సతీమణికి మల్లారెడ్డి రంగులు పూశారు. అలాగే, తన మనుమరాళ్లను ఎత్తుకుని మాస్ డ్యాన్స్ చేశారు. దప్పు కొడుతూ అక్కడ ఉన్న వారందరిలో జోష్ నింపారు. ఇక, తనదైన శైలిలో స్టేప్పులు వేస్తూ ఉత్సాహంగా కనిపించారు.

### హోలీ వేడుకలో న్యూజిలాండ్ ప్రధాని సందడి

హోలీ వేడుకల్లో న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లుక్సాన్ పాలుపంచుకున్నారు. ఉత్సాహంగా 3, 2, 1 అంటూ ప్రజలపై రంగులు చల్లారు. న్యూజిలాండ్ ప్రధాని సందడి చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకోండి

**-ట్రాఫిక్ డి.సీ.పికి బిఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారం ధూళిపాళఆధ్వర్యం ల వినతి పత్రం**



హైదరాబాద్ మార్చి 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ ఆద్వర్యంలో ట్రాఫిక్ డి.సీ.పి - టీ.సాయి మనోహర్ ని కలిసి మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటలకు పదవ తరగతి పరీక్షలు జరుగు సందర్భముగా వాహనాల రాక పోకలతో విద్యార్థులకు ఇబ్బందిగా ఉంటుందని కావున మణికొండ మట్టిచెట్టు, చింతచెట్టు, పాత ఆంధ్రా బ్యాంకు, లాలమ్మ గార్డెన్, పంచవటి కాలనీ కుడల్లలో వాహనాల రద్దీ మరీ ఎక్కువగా ఉంటుంది కావున అట్టి రద్దీని నియంత్రించడానికి వ్యవస్థ సమకూర్చి విద్యార్థులకు, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగినది అందుకు సదరు డి.సి.పి సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత సహకారాన్ని అందింస్తానని తెలియ పరచినారని అతన్ని కలసిన కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేంద్ర, ముత్తంగి లక్ష్మయ్య, యాలాల కిరణ్, భాను చందర్, సుమలిని, బొద్దు శ్రీధర్, యాలాల బెన్నీ, సయ్యద్ రఫీక్ లు తెలియ చేశారు.

## ప్రధాని మోదీకి థ్యాంక్స్ చెప్పిన పుతిన్



న్యూఢిల్లీ, మార్చి 14:ఉక్రెయిన్, రష్యా మధ్య శాంతి నెలకొల్పేందుకు ప్రపంచ దేశాల నేతలు చేస్తున్న ప్రయత్నాలపై వ్లాదిమిర్ పుతిన్ స్పందించారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్, భారత ప్రధాని మోదీలకు ఆయన థ్యాంక్స్ తెలిపారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపేందుకు ట్రంప్, మోదీలు నోబెల్ మిషన్ చేపట్టినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌తో 30 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరే అవకాశం ఉన్న నేపథ్యంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణపై చర్చలు చేపట్టేందుకు రష్యా సిద్ధంగా ఉందని, కానీ ఆ ఒప్పందానికి ముందు షరతులపై క్లారిటీ రావాలన్నారు.

2024 జూలైలో చేసిన ప్రతిపాదన ప్రకారం స్వల్పకాల పరిష్కారాలకు తాము అంగీకరించబోమని పుతిన్ పేర్కొన్నారు. కానీ యుద్ధ సంక్షోభాన్ని శాశ్వతంగా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఉక్రెయిన్, రష్యా సమస్య పరిష్కారానికి అమెరికా ప్రతినిధులు కొన్ని రోజుల క్రితం సౌదీ అరేబియాలో భేటీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్ ప్రతినిధులతో నిర్వహించిన చర్చల్లో 30 రోజల కాల్పుల విరమణ ప్రతిపాదన వచ్చింది.

ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ అంశంపై నిర్ణయం తీసుకోవడానికి ముందు.. వివిధ దేశాధినేతలకు థ్యాంక్స్ చెప్పాలనుకుంటున్నట్లు గురువారం పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు ట్రంప్ ఎంతో ప్రయత్నించారన్నారు. అన్ని దేశాలకు ఎన్నో సమస్యలు ఉన్నాయని, కానీ చైనా అధ్యక్షుడు, భారత ప్రధాని, బ్రెజిల్ అధ్యక్షుడు, సౌతాఫ్రికా అధ్యక్షుడు.. ఎంతో మంది దేశాధినేతలు.. ఉక్రెయిన్ సమస్య పరిష్కారం కోసం ఎంతో సమయాన్ని వెచ్చిస్తున్నారని పేర్కొన్నారు. శాంతి కోసం కృషి చేసినవారందరికీ థ్యాంక్స్ చెబుతున్నట్లు పుతిన్ తెలిపారు. ఓ మంచి లక్ష్యం కోసం నేతలందరూ పనిచేస్తున్నారని, యుద్ధాన్ని నివారించేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రాణ నష్టం జరగకుండా చూస్తున్నారని పుతిన్ తెలిపారు.

దీర్ఘకాలిక శాంతి ఏర్పడే అవకాశం ఉంటేనే.. ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరిస్తామని పుతిన్ చెప్పారు. ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన తర్వాత ప్రధాని మోదీ పలు మార్లు పుతిన్, జెలెన్‌స్కీతో మాట్లాడారు. గత నెలలో వైట్‌హౌజ్‌లో ట్రంప్‌తోనూ ఈ అంశంపై మోదీ భేటీ అయ్యారు. రష్య, ఉక్రెయిన్ సంక్షోభంలో భారత్ తటస్థంగా ఉన్నట్లు చెప్పారు. ఇది యుద్ధం జరిపే యుగం కాదు అని, ట్రంప్ తీసుకునే చర్యను సమర్థిస్తున్నట్లు కూడా మోదీ పేర్కొన్నారు.






## రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగాన్ని దృష్టి పెట్టుకొని 15% నిధులు కేటాయించాలి

**-ఎబివిపి ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టర్కు వినతి పత్రం**



హైదరాబాద్ మార్చి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగాని దృష్టి పెట్టుకొని 15% నిధులు కేటాయించాలని ఎబివిపి ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. అనతరం ఎబివిపి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ విద్యానగర్ జిల్లా కన్వీనర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తున్నది. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించి, వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు.తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు ఃఅ,నాఅ,నా బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులే, వారందరూ కూడా ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యశిస్తున్నారు.కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయల ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయి.ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారు.విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు.

రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా కొన్ని నెలల క్రితం ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయి, ఇప్పుడు బకాయిలను విడుదల చేయకపోతే సెమిస్టర్ పరీక్షలను బహిష్కరిస్తామని అంటున్నాయి.అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, ఇది చాలా దారుణం.విశ్వవిద్యాలయాలకు వాటి బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ పెంచకుండా ప్రైవేటు యూనివర్సిటీల వలె విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితి ఈ రాష్ట్రంలో దాపురించిందని విమర్శించారు. అన్ని యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారు.( ఉదా,, కాకతీయ యూనివర్సిటీ బడ్జెట్ 380 కోట్లు అయితే ప్రభుత్వ బ్లాక్ గ్రాంట్ 120 కోట్లు).గురుకులాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 83 మంది పేద పిల్లలు మరణించారని అయినా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర వీడట్లేదు వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు, ముక్కు పచ్చలారని పిల్లల మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కింది, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ నిత్య కృత్యంగా జరుగుతున్నదని పేర్కొన్నారు..చాలా వరకు గురుకులాలు, డిగ్రీ కళాశాలలు, కళాశాలలు పక్కా భవనాలు లేక అందులో చదివే పిల్లలు నరకయాతన అనుభవిసున్నారు.రాష్ట్ర పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఇది వరకే మంజూరు అయినా టీచింగ్ పోస్టులు 2878 అయితే ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నది అంటే 70% ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయి, పార్ట్ టైం, కాంట్రాక్టు ఫ్యాకల్టీయే దిక్కైంది, కొన్నిచోట్ల పాఠాలుచెప్ప కుండానే పరీక్షలు పెట్టే పరిస్థితి దాపురించిందంటే పరిస్థితి ఎంత దారుణంగా వుందోఅర్థంచేసుకోవాలన్నారు. 3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50% ఖాళీలతో నెట్టుకొస్తున్నారని, యూనివర్సిటీలకు లను నియమించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం యూనివర్సిటీలకు సంబంధించి కీలక నిర్ణయాలను తీసుకునే పాలకమండళ్ళను మాత్రం నియమించకుండా చోద్యంచూస్తున్నదని అన్నారు. రాష్ట్రం లోని 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు మంజూరు అయితే 2598 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఎెఎ, వృత్తి విద్యా కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు,జూనియర్ కళాశాలల్లో ఇప్పటికి గెస్ట్ లెక్చరర్లతోనే బోధన నడుస్తున్నదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారసమయం లో అనేక హామీలు,గ్యారెంటీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా విద్యార్థు లను, నిరుద్యోగులను నట్టేటముంచింది. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక సంవత్సర కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సంవత్సర కాలం దాటినా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను ధోకా చేస్తున్నది. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్ తమ ఖాతాలో వేసుకుంటున్నది తప్పితే కొత్త నోటిఫికేషన్ల విడుదలకు చర్యలు తీసుకోవట్లేదు.యువ వికాసం పేరుతో 5 లక్షల రూపాయల కార్డు లను యువతకు జారీ చేస్తామని,విద్యార్థులకు ల్యాప్ టాప్ లు,ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడు వెర్రి వేషాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని దుయ్యబట్టారు . ప్రొఫెషనల్ కోర్సులను అందిస్తున్న ప్రైవేటు, అటానమస్ కళాశాలల్లో ఫీజులు పెంపునకు ప్రతిపాదించినంఈఖీఅ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. ఈ నిర్ణయం వల్ల యాజమాన్యాలు విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తూ, ఉన్నత విద్యను పేద వర్గాల విద్యార్థులకు దూరం చేస్తున్నాయి, మెరిట్ విద్యార్థులు అధిక ఫీజుల కారణంగా ఆయా కళాశాలల్లో సీటు పొందలేకపోతున్నారన్నారు. వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించడంతో పాటుగా, పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని,విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని,ంఈఖీఅ తన ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని,యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాం. లేకపోతే విద్యార్థి ,నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోధు అని అన్నారు.

# వినియోగదారులకు హక్కులతో పాటు భాద్యతలు ఉన్నాయి !

## (15 మార్చి "ప్రపంచ వినియోగదారుల హక్కుల దినం" సందర్భంగా)

వ్యాపార వాణిజ్యదయాలకు కేంద్ర బిందువు ఏకైక వినియోగదారుడు మాత్రమే. వినియోగదారులకు స్పష్టమైన హక్కులు, బాధ్యతలు ఉంటాయి. అనైతిక అన్యాయమైనా వస్తు సేవలు, అక్రమ వ్యాపార పద్ధతులతో వినియోగదారుడు నష్టపోవడంతో అనాదిగా కొనసాగుతున్నది. వినియోగదారులకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, సమస్యల పట్ల తొలిసారి 15 మార్చి 1962న అమెరికాలో నాటి అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నెడీ మాట్లాడుతూ ప్రతి వినియోగదారునికి కొన్ని స్పష్టమైన హక్కులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఉపన్యాసాన్ని ప్రేరణగా తీసుకొని ప్రపంచ మానవాళి ప్రతి ఏట 15 మార్చిన "ప్రపంచ వినియోగదారుల హక్కుల దినం (వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ డే)"ను పాటించుట 1983 నుంచి ఆనవాయితీగా మారింది. వినియోగదారుల హక్కుల ప్రాధాన్యం, నిజాయితీగా వ్యాపార పద్ధతులు పాటించడం, వినియోగదారుల చట్టాల పరిజ్ఞానం, వస్తు నాణ్యత – సేవలు, వ్యాపార ఆచరణలు, సుస్థిర జీవనశైలి దిశగా వినియోగదారులు మారడం, వినియోగదారుల రక్షణ చర్యలు లాంటి అంశాలను ప్రచారం చేయడానికి ఈ వేదికను వినియోగించుకోవడం గత నాలుగు దశాబ్దాలుగా పైగా కొనసాగుతున్నది.

సుస్థిర జీవనశైలి దిశగా వినియోగదారుల మారడం.

2025 ప్రపంచ వినియోగదారుల హక్కుల దినం – 2025 ఇతివృత్తంగా "సుస్థిర జీవనశైలి దిశగా వినియోగదారుల మార్పు" అనే అంశాన్ని తీసుకొని ఆరోగ్యకర జీవనశైలి వైపు వినియోగదారుల దృష్టి కోణం మారడం, అందరికి అందుబాటులోకి తేవడం లాంటివి జరగాలి.

భారత వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాల ద్వారా భద్రత హక్కు, సమాచార హక్కు, ఎంపిక హక్కు, అభిప్రాయాలను వినిపించే హక్కు, పరిష్కార హక్కు, వినియోగదారుల విద్య హక్కు లాంటివి కల్పించబడినవి. కల్తీలు, చీకటి వ్యాపారాలు వినియోగదారులకు శాపాలుగా మారుతున్నాయి. భారత్‌లో 24 డిసెంబర్‌న "జాతీయ వినియోగదారుల దినం" జరుపుకోవడం జరుగుతోంది. వినియోగదారులకు అన్యాయాలకు, వస్తు సేవల లోపాలకు గురైనపుడు కోర్టులను లేదా ఫోరమ్‌లను ఆశ్రయించి న్యాయం పొందడమే కాకుండా అక్రమ వ్యాపారులకు శిక్షలు పడడానికి కూడా వెసులుబాటు కల్పించారు. వస్తు విలువలను బట్టి జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి వినియోగదారుల కోర్టుల్లో పరిష్కారాలు అందుతున్నాయి.

వినియోగదారులు హక్కులను అనుభవిస్తూనే తమ బాధ్యతలను కూడా మరువకుండా చట్టాలను గౌరవిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలి. వినియోగదారుల విద్య పట్ల అవగాహన పెంచుకొని నైతిక విలువలతో ప్రవర్తిస్తూ వ్యాపారుల అనైతిక చర్యలకు స్పందిస్తూ ముందుకు సాగాలి. వ్యాపార సంస్థలు, వినియోగదారుల మధ్య సద్భావనలు, నమ్మకాలు, నీతి నిజాయితీలు, జవాబుదారీతనం లాంటి అంశాల్లో సరైన సంబంధాలు కలిగి ఉండాలి.



-డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# కోదండ రామస్వామి రథోత్సవంలో నారా భువనేశ్వరి



అమరావతి, మార్చి 14: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సతీమణి ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి కుప్పంలో పర్యటించారు. హైదరా బాద్ నుంచి బెంగళూరు విమానా శ్రయం చేరుకొని అక్కడినుండి రోడ్డుమర్గంలో శాంతిపురం మండ లం రాళ్ళబుదుగురు గ్రామంలో వెలసిన కోదండ రామస్వామి బ్రహ్మోత్సవల్లో పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అత్యంత వైభవంగా నిర్వహించిన బ్రహ్మ రథోత్సవం కార్యక్రమంలో భక్తులతో పాటు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. తమ గ్రామంలో నిర్వహిస్తున్న స్వామి వారి రథోత్సవం లో పాల్గొన్న భువనేశ్వరి కి ఆలయ పండితులు వేద మంత్రాల తో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించారు

అంతకుముందు నియోజకవర్గం కి విచ్చేసిన భువనేశ్వరికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఘనంగా స్వాగతం పలికారు. అక్కడినుండి కదిరిముతనపల్లి గ్రామంలో కురభ కులస్తులు ఆరాధ్య దైవం సిద్దేశ్వర స్వామి పెద్ద దేవర కార్యక్రమంలో పాల్గొన్నారు.

12 సంవత్సరాలకు ఒక్కసారి జరుపుకునే ఈ పెద్ద దేవర కి కురభ కులస్తులు భారీగా తరలివచ్చారు. సుమారు 5 లక్షల మంది పాల్గొంటా రని అంచనా వేస్తున్నారు. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణ థో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. ఇంత భారీ సమూహం కుప్పం ప్రాంతంలో చేరడం అరుదు.

ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ, ఎంతో చరిత్ర కలిగిన కోదండరామస్వామి బ్రహ్మోత్సవల్లో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా సాంప్రదాయలను, ఆచారాలను తప్పకుండా పాటించడం మంచి విషయమే అని,భక్తి శ్రద్ధలతో పెద్ద దేవర నిర్వహించిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# టిడికి ఎంపి రఘునందన్ అల్టిమేటమ్

**-తమ లేఖలపై దర్శనం కల్పించాలని డిమాండ్**
**-ఏప్రిల్ లోగా నిర్ణయం తీసుకోవాలి**
**-లేకుంటే తెలంగాణ ప్రజా ప్రతినిధులతో వస్తాం**
**-టిటిడి కార్యాలయం వద్దే తేల్చుకుంటాం..**

తిరుపతి, మార్చి 14:టీటీడీ అధికారుల తీరు పై బీజేపీ ఎంపీ సీరియస్ అయ్యారు. తిరుమలలో తెలంగాణ ప్రజా ప్రతిని ధులు ఇచ్చిన లేఖలను పరిగణలోకి తీసుకోక పోవటం పైన మండిపడ్డారు. తెలంగాణ నేతల లేఖ లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఏపీ సీఎం సూచించినా.. టీటీడీ బోర్డు నిర్ణయించినా ఎందుకు పరిగణ లోకి తీసుకోవటం లేదని ప్రశ్నించారు. తిరుమలలో నేడు ఆయన శ్రీవారిని దర్శంచుకున్నారు.. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సిఫార్స్ లేఖలపై త్వరగా టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసారు. వేసవి సెలవులలో తామ భక్తులకు ఇచ్చే లేఖలపై దర్శనం కలిగించాలన్నారు.. ఏప్రిల్ లోగా పరిస్థితిలో మార్పు రాకుంటే తెలంగాణ ప్రతినిధుల ందరితో టిటిడి కార్యాలయానికి వచ్చి అక్కడే తేల్చుకుంటామని వార్నింగ్ ఇచ్చారు..

### పట్టించుకోవటం లేదు

తిరుమలలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల లేఖలను పట్టించుకోవటం లేదని ఆ రాష్ట్ర నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ వినతి మేరకు ఆ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల లేఖలను పరిగణలోకి తీసుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి టీటీడీకి సూచించారు. ఈ మేరకు నిబంధనలు సైతం ఖరారు చేసారు. ఫిబ్రవరి 1 నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధుల లేఖలు అమలు అయ్యేలా నిర్ణయం తీసుకున్నారు. దీంతో, తెలంగాణ నుంచి వచ్చే భక్తులకు తిరుమలలో దర్శనం.. వసతి కోసం ప్రజా ప్రతినిధులు లేఖలు ఇస్తున్నారు. అయినా.. పట్టించుకోవటం లేదంటూ తెలంగాణ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి సురేఖ తాజాగా ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాసారు.

### నిర్ణయం జరిగినా

తిరుమలలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల లేఖల ఆమోదం విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంది. ముఖ్యమంత్రి ఆదేశించిన విధంగా అమలు చేస్తే.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు రోజుకు 1100 టికెట్లు అదనంగా పెరుగుతాయని టీటీడీ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే రోజుకు 7500 దర్శనాలు వీఐపీలకు ఇస్తున్నారు. ఇక ప్రజాప్రతినిధుల లేఖలకు 2 వేల వీఐపీబేక్ దర్శనాలు ఇస్తున్నారు. ప్రస్తుతం రోజూ 75 వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకుంటున్నారు. కాబట్టి సహజంగా టీటీడీపై ఒత్తిడి అధికంగా ఉంటుందనే వాదన వినిపిస్తున్నారు. అయితే, తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు పిబ్రవరి 1వ తేదీ నుంచి పరిగణలోకి తీసుకొనేలా తొలుత నిర్ణయం జరిగింది. అయితే.. అమలు మాత్రం జరగటం లేదంటూ తెలంగాణ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఇదే అంశం పైన కీలక వ్యాఖ్యలు చేసారు. తెలంగాణ ప్రజాపతినిధుల లెటర్లకు వెంటనే దర్శనాలు, రూమ్ లు ఇవ్వాలని డిమాండ్ చేసారు.






# గ్రూప్ రాజకీయాలకు తావివ్వొద్దు.. నేతలకు చంద్రబాబు వార్నింగ్

అమరావతి, మార్చి 14: గ్రూప్ రాజకీయాలకు తావివ్వొద్దని నేతలకు టీడీపీ అధినేత చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు.

నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. "తెదేపా నాయకులు ఏ స్థాయిలోనూ వైకాపా నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదు. నేను ఇలా చెబితే.. వైకాపాకు ఓటేసిన వారికి పథకాలు ఇవ్వొద్దన్నట్లు ప్రచారం చేస్తున్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో వివక్ష ఉండదు. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం. సంక్షేమ పథకాలు వేరు.. రాజకీయ సంబంధాలు వేరు" అని చంద్రబాబు తెలిపారు.

# వ్యూహాత్మక భాగస్వామ్య బలోపేతం దిశగా భారత్-మారిషస్ ఉమ్మడి ప్రణాళిక

న్యూఢిల్లీ, మార్చి 14:2025, మార్చ్ 11, 12వ తేదీల్లో భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేపట్టిన మారిషస్ అధికార పర్యటన సందర్భంగా మారిషస్ ప్రధానమంత్రి డాక్టర్ నవీన్ చంద్ర రాంగూలాం, శ్రీ మోదీల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లోని అన్ని పార్శ్వాల గురించి సమగ్రమైన, ఫలవంతమైన చర్చలు జరిగాయి.

మార్చి 11న జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో.. చరిత్ర, భాష, సంస్కృతి, వారసత్వం, బంధుత్వం, ఉమ్మడి విలువల పరంగా భారత్, మారిషస్ ల అనుబంధం ఎంతో ప్రత్యేకమైనదని, సాటిలేనిదని నేతలిద్దరూ పునరుద్ఘాటించారు. ఇరుదేశాల ప్రజల మధ్య గల బలమైన సాంస్కృతిక బంధాలే భారత్-మారిషస్ ల ప్రత్యేక అనుబంధానికి మూలమని అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఈ అనుబంధం సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా అభివృద్ధి చెందిందని, ఇది వివిధ రంగాలకు విస్తరించి రెండు దేశాలకు, ప్రజలకు, విస్తృత హిందూ మహాసముద్ర ప్రాంతానికి ప్రయోజనం చేకూరుస్తోందని వారు విశ్లేషించారు.

మారిషస్ స్వాతంత్ర్యం పొందిన నాటి నుంచీ దేశ సాంఘిక-ఆర్థిక పురోగతికి... చిరకాల మిత్రదేశం, విశ్వసనీయ భాగస్వామి అయిన భారత్ దన్నుగా నిలిచిందని శ్రీ రాంగూలాం వ్యాఖ్యానించారు. భారత్ తమకు అన్నివేళలా అండగా నిలిచిందన్న ఆయన, భవిష్యత్తులో ఇరుదేశాలకూ ప్రయోజనం కలిగించే విధంగా ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు.

2015 మార్చిలో తాను చేపట్టిన మారిషస్ పర్యటనను గుర్తు చేసుకున్న భారత ప్రధాని, విజన్ సాగర్ (ఆ ప్రాంతంలోని దేశాలన్నిటికీ భద్రత, అభివృద్ధి) పేరిట తాను చేసిన ప్రతిపాదన గురించి చెబుతూ, విజన్ సాగర్ విజయవంతం అయ్యేందుకు మారిషస్ కీలకమని అన్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం పట్ల మారిషస్ చూపుతున్న నిబద్ధత, సహకారాలని కొనియాడారు. విజన్ సాగర్.... పొరుగు దేశాలకు ప్రథమ ప్రాధాన్యం, గ్లోబల్ సౌత్ కు ప్రాముఖ్యం వంటి భారత కీలక విధానాల్లో మారిషస్ ముఖ్యమైనదని, పరస్పర ప్రయోజనం పొందేందుకూ ఈ విధానాల సాకారానికీ మారిషస్ కీలకమని శ్రీ మోదీ అన్నారు.

విలక్షణమైన, దృఢమైన ద్వైపాక్షిక బంధాల గురించి ప్రస్తావించిన నేతలు, ఇరుదేశాల మధ్య నెలకొన్న ప్రత్యేకమైన అనుబంధానికి నూతన దిశ కల్పించి బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యంగా పరివర్తన చేయవలసిన సమయం ఆసన్నమైందని అభిప్రాయపడ్డారు.

ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు అనేక స్థాయుల్లో పరస్పర విశ్వాసం, అవగాహనల ఆధారంగా కొనసాగుతున్నాయని, పరస్పర, ఉన్నతస్థాయి పర్యటనలు ఈ సంబంధాలను బలోపేతం చేస్తున్నాయని నేతలిరువురూ అభిప్రాయం వ్యక్తం చేశారు. భారత్ జి-20 అధ్యక్షత సమయంలో మారిషస్ అతిథి దేశంగా పాల్గొనడం వల్ల, అనేకరంగాల్లో సంబంధాలు మరింత బలపడ్డాయని, వీటిని కొనసాగించ వలసిన అవసరం ఉందని ఇరువురు నేతలూ అంగీకరించారు.

ఇరుదేశాల పార్లమెంట్ల మధ్య ప్రస్తుతం జరుగుతున్న చర్చలను స్వాగతించిన నేతలు, సామర్థ్య పెంపు సహా పార్లమెంటు కార్యకలాపాల్లో అనుసరించదగ్గ ఉత్తమ పద్ధతులను గురించిన సమాచారం పంచుకోవాలని, ఇరుదేశాల పార్లమెంటు సభ్యుల మధ్య సంభాషణలని మరింత ముందుకు తీసుకువెళ్ళాలని నిర్ణయించారు.

మారిషస్ కు స్వాతంత్ర్యం లభించిన నాటి నుంచీ భారత్ ముఖ్య అభివృద్ధి భాగస్వామిగా ఉంటూ మౌలిక సదుపాయాలు, ఇతర అభివృద్ధి పనుల్లో స్థిరమైన సహాయ సహకారాలను అందించిందని ఇరువురు నేతలూ అభిప్రాయపడ్డారు. ఇండియా-మారిషస్ మెట్రో ఎక్స్ప్రెస్ ప్రాజెక్ట్, నూతన సుప్రీంకోర్టు భవంతి, కొత్త ఈఎన్ టీ ఆసుపత్రి, 956 గృహాల సముదాయం, ఎడ్యుకేషన్ టాబ్లెట్లకు సంబంధించిన ప్రాజెక్టుల వంటి అనేక ప్రాజెక్టులలో భారత్ సహాయం మరువలేనిదన్న శ్రీ రాంగూలాం, అనేక ఏళ్ళపాటుగా కొనసాగుతున్న భారత్ సహాయ సహకారాలు, అనేక రంగాలకు, దేశ ప్రజలకు లబ్ధి చేకూర్చిందని కృతజ్ఞత వ్యక్తం చేశారు.

భారత్ సహకారంతో అగలెగాలో నిర్మితమైన కొత్త రన్ వే, జెట్టీలు(రేవుకట్ట) ఎంతో ప్రయోజనకరమైనవని, ముఖ్యంగా ఇటీవల అగలెగాను అతలాకుతలం చేసిన చిడో తుఫాను నేపథ్యంలో, ప్రజలకు అత్యవసర సహాయాన్ని అందించడంలో కొత్త సదుపాయాలు కీలకంగా మారాయని ఇద్దరు నేతలు విశ్లేషించారు. రవాణా విమానాలు, ఓడలు సహా, భారత ప్రభుత్వం అందించిన తక్షణ సహాయం, నిర్వాసితుల పునరావాస చర్యల్లో ఎంతో సహాయపడిందని మారిషస్ ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. మారిషస్ కు ఎటువంటి సహాయం అవసరమైనా, తొలిగా స్పందించే దేశంగా భారత్ మరోసారి తనను తాను నిరూపించుకుందని అన్నారు. అగలెగా అభివృద్ధిలో, అక్కడి ప్రజల సంక్షేమం కోసం చేపట్టే పనుల్లో ఈ సందర్భంగా ఆయన భారత్ సహాయాన్ని అర్థించారు.

ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రీనల్ ట్రాన్స్ ప్లాంట్ యూనిట్, ఫోరెన్సిక్ ప్రయోగశాల, జాతీయ ఆర్కైవ్స్, గ్రంథాలయం, సివిల్ సర్వీస్ కళాశాల, ముఖ్యమైన సామాజిక సంక్షేమ, అభివృద్ధి ప్రాజెక్టులు కీలకమైనవని, వాటిని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి కొనసాగిస్తామని నేతలు వెల్లడించారు.

అంతరిక్ష రంగం, వాతావరణ మార్పు

అంతరిక్ష రంగంలో రెండు దేశాల మధ్య సహకారం ఎంతో ప్రయోజనకరంగా ఉందని, ఇది మారిషస్‌తో తనకున్న ప్రత్యేక సంబంధాలకు భారత్ కట్టబెడుతున్న ప్రాముఖ్యానికి అద్దంపడుతోందని నేతలు ఇరువురూ అంగీకరించారు. మారిషస్ కోసం ఒక ఉపగ్రహాన్ని సంయుక్తంగా రూపొందించే పనిలో భారత్ సహకారాన్ని అందిస్తున్నందుకు భారత ప్రభుత్వానికి మారిషస్ ప్రధాని అభినందనలు తెలిపారు. ఈ సహకారం మారిషస్ అభివృద్ధి ప్రస్థానంలో భారత్ అందిస్తున్న దృఢమైన మద్దతుకు ఒక నిదర్శనంగా ఉందని కూడా ఆయన అన్నారు.

అంతరిక్ష రంగంలో సహకారాన్ని మరింత విస్తరించుకోవడానికి ఈ కింది అంశాలపై వారు తమ అంగీకారాన్ని వ్యక్తం చేశారు:

మారిషన్ శాస్త్రవేత్తలకు, నిపుణులకు అవసరమైన శిక్షణను భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)లో అందజేయడం సహా భారత్-మారిషస్ ఉపగ్రహానికి విజయవంతంగా రూపకల్పన చేయడంతోపాటు ఆ ఉపగ్రహాన్ని ప్రయోగించే దిశగా కలిసి పనిచేయాలి.

మారిషస్‌లో వివిధ కాలాల్లో వాతావరణ ముందస్తు సూచన ప్రణాళికలను, వేవ్ రైడర్ బాయస్, బహుళ ఆపదల వేళల్లో అనుసరించదగ్గ అత్యవసర ప్రణాళికలను అమలుపరచడంలో సాయం చేయాలి. దీనివల్ల విపత్తులను దీటుగా ఎదుర్కోవడానికి, ప్రతిస్పందన వ్యవస్థను రూపొందించుకోవడానికి మారిషస్‌కు అండదండలు లభిస్తాయి.

మారిషస్‌లో ఏర్పాటు చేసిన ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్ సెంటర్‌లో ఇస్రోకు, మారిషస్ రిసర్చ్ అండ్ ఇన్నొవేషన్ కౌన్సిల్ (ఎంఆర్ఐసీ)కి మధ్య ప్రస్తుతం అమలవుతున్న సహకారాన్ని పునరుద్ధరించుకోవాలి.

మారిషస్ అవసరాలను తీర్చడానికి అంతరిక్ష రంగం, వాతావరణ మార్పు రంగం.. ఈ రెండు రంగాలలో సహకరించుకొనేందుకు కొత్త అవకాశాలను పరిశీలించాలి. దీనికి సంబంధించిన సామర్థ్యాలను పెంపొందించే కార్యక్రమాలకు మద్దతివ్వాలి.

ఎర్త్ అబ్జర్వేషన్ అప్లికేషన్‌తోపాటు ఇంటరాక్టివ్ కంప్యూటింగ్ ఫ్రేంవర్క్.. వీటిని ఉపయోగించుకొనే లక్ష్యంతో ఒక అభివృద్ధి ప్రధాన భాగస్వామ్య ప్రాజెక్టును మొదలుపెట్టాలన్న భారత ప్రభుత్వ ప్రతిపాదనను ముందుకు తీసుకుపోవాలి. ఈ ప్రాజెక్టు ఉద్దేశం మారిషన్‌లో తీవ్ర వాతావరణ ఘటనలను పర్యవేక్షించడంతోపాటు వాతావరణ మార్పులు ప్రసరించే ప్రభావాలను కూడా సమర్ధంగా అధ్యయనం చేయడం. ఈ ప్రాజెక్టును క్వాడ్ ఛత్రఛాయలో ఇస్రో, భూవిజ్ఞాన శాస్త్రాల మంత్రిత్వ శాఖ (ఎంఓఈఎస్) నిర్వహిస్తాయి.

ఆరోగ్యం, విద్యారంగాల్లో సహకారం

భారత ఆరోగ్యరంగ డీపీఐలు, ప్లాట్‌ఫామ్‌ల ద్వారా మారిషన్ అభివృద్ధికి సహకరించడం సహా ఆరోగ్యం, విద్యారంగాల్లో మౌలికసదుపాయాల అభివృద్ధికి భారత్ అందించిన మద్దతును ప్రధానంగా ప్రస్తావిస్తూ, మారిషస్ ప్రజల కోసం నాణ్యమైన, సరసమైన, అందరికీ అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను అందించడం పట్ల తమ నిబద్ధతను ఇరు దేశాల ప్రధానమంత్రులు పునరుద్ఘాటించారు. భారత జన్ ఔషధీ కేంద్రాలను విదేశాల్లో తొలిసారిగా మారిషన్‌లో ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఇరువురు నేతలు, దేశంలోని అన్ని ప్రాంతాలకు ఈ కేంద్రాలను విస్తరించనున్నట్లు తెలిపారు.

పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం, సంబంధిత సామాజిక సమస్యల సవాళ్ల నేపథ్యంలో పునరావాస కేంద్రాల ఏర్పాటు ద్వారా ఈ దురవాట్లను రూపుమాపేందుకు కలిసి పనిచేయనున్నట్లు ఇరువురు నేతలు ప్రకటించారు. అలాగే భారత మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ నైపుణ్యాలు, సహకారం అండగా మాదకద్రవ్యాల నిర్మూలన కోసం సమష్టిగా పనిచేస్తామని వారు తెలిపారు.

మారిషస్‌లో ఆరోగ్య సంరక్షణ రంగాన్ని డిజిటలైజ్ చేయుటలో సహాయం అందించడం కోసం భారత్ నుంచి ఒక నిపుణుడి సేవలను డిప్యుటేషన్ ద్వారా వినియోగించుకోవడంతో పాటు మారిషన్‌లో డిజిటల్ హెల్త్ కార్యాలయ వ్యవస్థను ప్రారంభించడం ద్వారా ఆరోగ్య రంగంలో సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనున్నట్లు ఇరువురు ప్రధానులు తెలిపారు.

ఆయుష్ రంగంలో సహకారం ప్రాముఖ్యతను ఇరువురు నేతలు ప్రధానంగా ప్రస్తావించారు. మారిషస్‌లో ఆయుష్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఏర్పాటులో మద్దతునిస్తున్న భారత్‌కు ప్రత్యేక కృతజ్ఞలు తెలిపిన మారిషన్ ప్రధానమంత్రి, ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు విషయంలో భారత్ నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని ఆకాంక్షించారు. అలాగే భారత్‌లో చికిత్స పొందుతున్న మారిషస్ పౌరులకు భారత్ అన్ని విధాలుగా అండగా నిలుస్తోందన్నారు.

పాఠశాల విద్య అభివృద్ధి కోసం మెరుగైన పాఠ్యప్రణాళిక రూపకల్పనలో పరస్పర సహకారానికై నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ (ఎన్‌సీఈఆర్‌టీ), మారిషస్ ఉన్నత విద్యాశాఖ మధ్య కొనసాగుతున్న చర్చలను స్వాగతించిన ఇరువురు ప్రధానులు, ఈ సహకారం ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలతో పాటు పాఠశాల విద్యారంగంలో సంస్థాగత సంబంధాలనూ బలోపేతం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు. నేషనల్ సైన్స్ అండ్ టెక్నాలజీ వ్యూహం అమలు కోసం ప్రణాళికను సిద్ధం చేయడం, మారిషస్‌లో డైరెక్టరేట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ స్థాపన సహా శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ ? మారిషస్ బంధాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు వారు తెలిపారు.

ఆఫ్రికా ప్రాంతంలోని దేశంతో భారత్ చేసుకున్న మొట్టమొదటి వాణిజ్య ఒప్పందమైన సమగ్ర ఆర్థిక సహకారం- భాగస్వామ్య ఒప్పందం (సీఈసీపీఏ) ను ఇరుదేశాల ఆర్థిక, వాణిజ్య సంబంధాల్లో కీలక మైలురాయిగా అభివర్ణించిన ఇరువురు నేతలు, తమ ఉమ్మడి లక్ష్యమైన ఆర్థిక వృద్ధి, శ్రేయస్సు కోసం ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్య సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఇతర అంశాలతో పాటు, మారిషస్‌కు గల ప్రాదేశిక ప్రయోజనం, సాంస్కృతిక సంబంధాలను గురించి ప్రధానంగా ప్రస్తావించిన ఆ దేశ ప్రధానమంత్రి, ఆఫ్రికా ఖండ స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతం (ఏఎఫ్‌సీఎఫ్‌టీఏ)లో భాగంగా ఉన్న మారిషస్‌ను భారత కంపెనీలు, వ్యాపారులు ఆఫ్రికాతో భారత్ సంబంధాలకు వారధిగా ఉపయోగించుకుని, ఆఫ్రికా అందించే వాణిజ్య, వ్యాపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇరు దేశాల మధ్య వాణిజ్య, వ్యాపార సంబంధాలను విస్తృతం చేయడం పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ఇరువురు నేతలు కింది అంశాల్లో పరస్పర సహకారం కోసం ఏకాభిప్రాయానికి వచ్చారు:

ఇరు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక సహకారం, భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం కోసం సీఈసీపీఏ కింద ఉన్నత స్థాయి సంయుక్త వాణిజ్య కమిటీ రెండో సమావేశాన్ని నిర్వహించడం.

ఇరు దేశాల భాగస్వామ్య సెంట్రల్ బ్యాంకులు స్థానిక కరెన్సీ సెటిల్మెంట్ గురించిన అవగాహన ఒప్పందంపై సంతకాలు చేయడం ద్వారా భారత, మారిషస్ కరెన్సీలను మాత్రమే ఉపయోగించడం ద్వారా ద్వైపాక్షిక వాణిజ్య లావాదేవీల నిర్వహణను సులభతరం చేయడం.

ప్రస్తుత చర్చల అనంతరం, ఒప్పంద దుర్వినియోగానికి సంబంధించి అమలులో ఉన్న రెట్టింపు పన్ను విధానాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సవరించే ప్రోటోకాల్‌ను సాధ్యమైనంత త్వరగా ఆమోదించడం.

దీర్ఘకాలిక, సుస్థిర ఆర్థిక వృద్ధి కోసం మారిషస్ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి సముద్ర ఆర్థిక వ్యవస్థ, ఫార్మాస్యూటికల్స్, ఐటీ, ఫిన్‌టెక్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడం.

డిజిటల్ సహకారం

పెద్ద సంఖ్యలో జనాభాను దృష్టిలో ఉంచుకుని భారత్ రూపొందించిన డిజిటలైజేషన్ కార్యక్రమాలు సాధించిన విజయాలు, పరిపాలన, సేవారంగాల్లో వాటి సానుకూల ప్రభావాన్ని ప్రధానంగా ప్రస్తావించిన మారిషస్ ప్రధానమంత్రి, తమ దేశంలో వివిధ రంగాల డిజిటలైజేషన్ కోసం భారత్ సహకారాన్ని అభ్యర్థించారు. ఈ అభ్యర్థనకు స్పందించిన భారత ప్రధానమంత్రి ఈ విషయంలో తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. దీనికి అనుగుణంగా ఇరువురు నేతలు కింది అంశాల్లో సహకారం కోసం ఏకాభిప్రాయానికి వచ్చారు:

మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్‌లో ఈ-జ్యుడీషియరీ వ్యవస్థ అమలు సహా ప్రాచీన పత్రాలు, రికార్డుల డిజిటలైజేషన్‌కు సహకారం అందించడం.

సైబర్ భద్రత, డిజిటల్ ప్రజా మౌలికసదుపాయాలు, సామర్థ్యాలను పెంపొందించే కార్యక్రమాలు సహా ఐసీటీ రంగంలో సహకారాన్ని మరింత బలోపేతం చేయడం.

భారత్ రూపొందించిన పీఎమ్ గతి శక్తి డిజిటల్ ప్లాట్‌ఫామ్ వంటి విజయవంతమైన డిజిటల్ సాధనాలను మారిషస్ అవసరాలకు అనుగుణంగా అమలు చేయు మార్గాలను అన్వేషించడం.

రక్షణ, సముద్ర భద్రతా సహకారం ద్వైపాక్షిక సంబంధాలకు ఒక ముఖ్యమైన మూలస్తంభంగా ఉందని, ఈ రంగంలో సన్నిహిత సహకారం వ్యూహాత్మక మార్పుతో రెండు దేశాలకు ఎంతో ప్రయోజనం చేకూర్చిందని ఇరువురు నేతలు గుర్తించారు.

స్వేచ్ఛాయుత, బహిరంగ, సురక్షితమైన హిందూ మహాసముద్ర ప్రాంతాన్ని నిర్ధారించడానికి భాగస్వామ్య నిబద్ధతను కలిగి ఉన్న మారిషన్, భారతదేశం ఈ ప్రాంతంలో సహజ భాగస్వాములుగా అభివర్ణించారు. సముద్ర సంబంధ సవాళ్లను ఎదుర్కోవడంలోనూ, ఈ ప్రాంతంలో విస్తృత వ్యూహాత్మక ప్రయోజనాలను రక్షించడంలోనూ కలిసి పనిచేయాలనే తమ సంకల్పాన్ని పునరుద్ఘాటించారు.

తమ విస్తృత ప్రత్యేక ఆర్థిక మండలాన్ని (ఇఇజడ్ ) రక్షించడంలో అచంచలమైన మద్దతు అందిస్తున్నందుకు భారతదేశానికి మారిషస్ ప్రధానమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రక్షణ, సముద్ర ఆస్తులను సమకూర్చడం, నౌకలు, విమానాలను క్రమానుసార మోహరింపు, ఉమ్మడి సముద్ర పర్యవేక్షణ, హైడ్రోగ్రాఫిక్ సర్వేలు, పర్యవేక్షణ, ద్వైపాక్షికవిన్యాసాలు, సమాచారం పంచుకోవడం, శిక్షణపరంగా మద్దతు వంటి చర్యల ద్వారా మారిషస్‌కు భారత్ ప్రధాన భద్రతా ప్రదాతగా అవతరించింది.

తీర రక్షణ నౌకలు విక్టరీ, వాలియంట్ బారకుడా పునరుద్ధరణకు భారతదేశం అందిస్తున్న నిరంతర సహాయానికి కూడా మారిషస్ ప్రధానమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రధానమంత్రి మాట్లాడుతూ... మారిషస్ భారతదేశానికి ప్రత్యేక సముద్ర భాగస్వామి అని, భారతదేశ విజన్ సాగర్ (ప్రాంతంలో అందరికీ భద్రత, వృద్ధి) కింద ఒక ముఖ్యమైన భాగస్వామి అని పేర్కొన్నారు. . ప్రాంతంలో ఉమ్మడి లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని, మారిషస్ రక్షణ, భద్రతా అవసరాలను పెంపొందించడంలో భారతదేశం తన నిరంతర మద్దతును, సహాయాన్ని కొనసాగిస్తుందని భారత ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు.

ఈ ప్రాంతంలో పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి తమ ఉమ్మడి ఆకాంక్షను పునరుద్ఘాటించిన నాయకులు ఈ విధంగా తీర్మానించారు:

మారిషన్ అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని, రక్షణ, సముద్ర ఆస్తులు, సామగ్రిని అందించడంలో సహకారాన్ని కొనసాగిచ సంయుక్త సముద్ర నిఘా, హైడ్రోగ్రఫీ సర్వేల కోసం నౌకలు,విమానాల మోహరింపును పెంచడం ద్వారా సముద్ర సహకారాన్ని పెంపొందించడం.

అగలేగా ద్వీపంలో కొత్తగా నిర్మించిన రన్ వే, జెట్టీని మరింత ఉపయోగించుకోవడంతో సహా మారిషస్ ఈఈజెడ్ ను సురక్షితంగా ఉంచే దిశగా సహకారాన్ని పెంపొందించుకోవడం.

సముద్ర పరిధిపై అవగాహనను పెంపొందించేందుకు సముద్ర సమాచారాన్ని పంచుకునే జాతీయ కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించడం.

మారిషన్ పోర్ట్ అథారిటీకి సముద్ర కార్యకలాపాలు, మెరైన్ ఇంజనీరింగ్, పోర్ట్ భద్రతా బాధ్యత , పోర్ట్ అత్యవసర పరిస్థితులు పోర్ట్ రక్షణ రంగాలలో నైపుణ్యాన్ని అందించడం ద్వారా సహకరించడం.

మారిషన్ పోలీస్ బలగాల పెరుగుతున్న అవసరాలను తీర్చేందుకు, శిక్షణా కార్యక్రమాలు, సామర్థ్య పెంపు చర్యలను చేపట్టడం.

చాగోస్ దీవులపై ప్రస్తుతం మారిషస్, బ్రిటన్ యునైటెడ్ మధ్య జరుగుతున్న చర్చలను ఇద్దరు నాయకులు స్వాగతించారు. చాగోస్ సమస్యపై మారిషన్‌కు భారత్ దృఢమైన మద్దతును ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. ఈ విషయంలో భారత ప్రధాని వ్యక్తిగత మద్దతు ఇవ్వటమే కాకుండా ప్రపంచ నాయకులతో ఆయన నేరుగా చర్చించడం పట్ల మారిషస్ ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యంగా హిందూ మహాసముద్ర రిమ్ అసోసియేషన్ (ఐఓఆర్ఏ), కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్ , గ్లోబల్ బయోఫ్యూయెల్స్ అలయన్స్, ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్, విపత్తులను ఎదుర్కొనే మౌలిక సదుపాయాల కూటమి ద్వారా ప్రాంతీయ, బహుపాక్షిక యంత్రాంగం కింద సహకారాన్ని పెంపొందించడంలో కలిసి పనిచేయడానికి నాయకులు అంగీకరించారు. కొలంబో భద్రతా సదస్సు వ్యవస్థాపక పత్రాలపై ఇటీవల సంతకం చేయడాన్ని, 2025-26 కాలానికి ఐఓఆర్ఏ అధ్యక్ష పదవిని భారత్ చేపట్టడాన్ని వారు స్వాగతించారు.

సముద్ర భద్రతపై సహకారాన్ని పెంపొందించడానికి, హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఉమ్మడి సవాళ్లను పరిష్కరించడానికి ఈ ప్రాంతీయ యంత్రాంగాల ప్రాముఖ్యతను వారు గుర్తించారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మితే ఖబర్దార్ : ఆర్. కృష్ణయ్య



హైదరాబాద్, మార్చి 14:అంతర్జాతీయ స్థాయికి అనుగుణంగా ఉన్న గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబర్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హోటల్లో సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.

ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్దన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల రక్షణలో కీలక కార్యక్రమాలు మరియు పరిణామాలు

న్యూఢిల్లీ, మార్చి 14:ప్రతి సంవత్సరం మార్చి 15న జరుపుకునే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం, వినియోగదారుల హక్కులు మరియు రక్షణను సమర్థించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. ఈ రోజు అన్ని వినియోగదారుల ప్రాథమిక హక్కులను ప్రోత్సహించడానికి మరియు ఆ హక్కులను గౌరవించబడాలని మరియు రక్షించబడాలని ప్రోత్సహించడానికి ఒక అవకాశం. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని మొదటిసారిగా 1983లో జరుపుకున్నారు. మార్చి 15, 1962న అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నెడీ జూ కాంగ్రెస్‌ను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని స్మరించుకోవడానికి ఈ తేదీని ఎంచుకున్నారు, అక్కడ ఆయన వినియోగదారుల హక్కులను అధికారికంగా గుర్తించిన మొదటి ప్రపంచ నాయకుడు అయ్యాడు.

2025 ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం యొక్క థీమ్, 'సుస్థిరమైన జీవనశైలికి న్యాయమైన పరివర్తన.' ఈ థీమ్ స్థిరమైన మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంపికలను అన్ని వినియోగదారులకు అందుబాటులో, అందుబాటులో మరియు సరసమైనదిగా చేయవలసిన అత్యవసర అవసరాన్ని ప్రతిబింబిస్తుంది – అదే సమయంలో ఈ పరివర్తనలు ప్రజల ప్రాథమిక హక్కులు మరియు అవసరాలను సమర్థిస్తాయని నిర్ధారిస్తుంది. ఈ సంవత్సరం ప్రచారం స్థిరమైన జీవనశైలిని సాధించడానికి అవసరమైన మార్గాలను హైలైట్ చేస్తుంది మరియు ప్రపంచవ్యాప్తంగా బలమైన వినియోగదారుల రక్షణ మరియు సాధికారతకు పిలుపునిస్తుంది.

భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల శాఖ, వినియోగదారులను శక్తివంతం చేయడానికి, ఫిర్యాదుల పరిష్కార విధానాలను బలోపేతం చేయడానికి మరియు పారదర్శకమైన మరియు న్యాయమైన మార్కెట్‌ను నిర్ధారించడానికి అనేక కొత్త చొరవలు మరియు విధానాలను ప్రవేశపెట్టింది. 2024లో, ప్రధాన పరిణామాలలో ఇ-కామర్స్ నిబంధన లు, డిజిటల్ విని టయోగదారుల రక్షణ, ఉత్పత్తి భద్రతా ప్రమాణాలు మరియు స్థిరమైన వినియోగ చొరవలలో మెరుగుదలలు ఉన్నాయి.

# భారత సృజనాత్మక రంగంతో ప్రపంచ మీడియా సంస్థలు మమేకమయ్యేలా 'వేవ్స్' తోడ్పడుతుంది: కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్

న్యూఢిల్లీ, మార్చి 14:మీడియా-వినోద రంగంలో అంతర్జాతీయ సహకార విస్తృతి లక్ష్యంగా చేపట్టిన ఒక ప్రధాన కార్యక్రమంగా కేంద్ర ప్రభుత్వం ఈ రోజు న్యూఢిల్లీలోని చాణక్యపురిలోగల సుష్మా స్వరాజ్ భవన్‌లో 'వేవ్స్-2025'పై ఉన్నత స్థాయి గోష్ఠి ఏర్పాటు చేసింది. ముంబయిలో ఈ ఏడాది మే 1 నుంచి 4 వరకూ సాగే 'వరల్డ్ ఆడియో విజువల్-ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్' (వేవ్స్) సన్నాహకాల్లో భాగంగా అంతర్జాతీయ సమాజాన్ని ఇందులో మమేకం చేయడం ధ్యేయంగా సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమం నిర్వహించింది.

కేంద్ర మంత్రులు డాక్టర్ ఎస్.జైశంకర్ (విదేశీ వ్యవహారాలు), శ్రీ అశ్వినీ వైష్ణవ్ (సమాచార-ప్రసార, రైల్వే, ఎలక్ట్రానిక్స్-ఐటీ), మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్ర సమాచార-ప్రసారశాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఈ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు, మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి సుజాత సౌనిక్లతోపాటు దాదాపు 100 మంది విదేశీ రాయబారులు, హైకమిషనర్లు కూడా హాజరయ్యారు.

మీడియా-వినోదంసహా డిజిటల్ విస్తృతిపై సహకారం బలోపేతం చేయడంలో భాగంగా సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ, మహారాష్ట్ర ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందంపై సంతకాలు పూర్తికావడం ఈ కార్యక్రమ విశేషాంశం.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ- "సృజనాత్మకత, మీడియా, సాంకేతిక పరిజ్ఞానాల సమ్మేళనం ప్రపంచ మీడియా రంగం రూపాంతరీకరణకు తోడ్పడటమే కాకుండా ఈ దిశగా సంయుక్త కృషి సమున్నత స్థాయికి చేరుతుంది" అని వ్యాఖ్యానించారు. అలాగే "అన్ని రంగాల్లోని సృష్టికర్తల సమూహం అత్యున్నత విలువలతో కథన సృష్టి చేయగలదు... 'వేవ్స్-2025' ప్రధానోద్దేశం ఇదే"నని ఆయన పేర్కొన్నారు. "ఇందులో భాగంగానే ముంబయిలో మే 1 నుంచి 4వ తేదీవరకూ నిర్వహించే 'వేవ్స్-2025'కు సాంకేతిక, మీడియా, వినోద రంగాల్లో దిగ్గజాలను మేం ఆహ్వానిస్తున్నాం" అని ప్రకటించారు. అంతర్జాతీయ వేదికపై వివిధ రూపాల్లో భారత్ కృషిని విశదీకరిస్తూ- ప్రపంచ స్థాయి సృష్టికర్తల ఆర్థిక వ్యవస్థకు ఉత్తేజమిచ్చే రీతిలో ఈ రంగంలోని భాగస్వాములు కూడా 'వేవ్స్-2025లో చురుగ్గా పాలుపంచుకోవాలని మంత్రి ఆహ్వానం పలికారు.

అనంతరం డాక్టర్ ఎస్.జైశంకర్ ప్రసంగిస్తూ- "మీడియా-వినోద పరిశ్రమలో చర్చలు, సహకారం, ఆవిష్కరణలను ప్రోత్సహించగల కీలక వేదికగా 'వేవ్స్-2025 ఉపయోగపడుతుంది. పరిశ్రమలో దిగ్గజ సంస్థలు, భాగస్వాములు, ఆవిష్కర్తలను ఏకం చేయడం ద్వారా అవకాశాల అన్వేషణ, సమస్యల పరిష్కారం సహా ఈ రంగం భవిష్యత్తు రూపమివ్వడంలోనూ తోడ్పడగలదు'' అన్నారు. "ఆర్థిక-రాజకీయ పునఃసమతౌల్యం నేడు సాంస్కృతిక సమతౌల్యం దిశగా పయనిస్తోంది. మనం స్థానికులుగా మమేకం కాలేకపోతే ప్రపంచంతో మమేకం కాలేమన్నది వాస్తవం. ఈ దిశగా మన కృషి వెనుకగల స్ఫూర్తిని 'వేవ్స్-2025' ప్రతిబింబిస్తుంది" అని మంత్రి స్పష్టం చేశారు. మరోవైపు "వేవ్స్-2025' కింద అంతర్జాతీయ సహకార విస్తృతికిగల అవకాశాలపై రాయబారులు, హై కమిషనర్లు వారి దేశాల్లోని ప్రభుత్వాలకు పూర్తి అవగాహన దిశగా చొరవ చూపాలి" అని కోరారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ తన ప్రసంగంలో కొన్ని కీలకాంశాలను ప్రస్తావించారు. ''ముంబయి నగరం భారత ఆర్థిక-వినోద రాజధాని కాబట్టి, 'వేవ్స్-2025' నిర్వహణకు ఇది అత్యంత సముచిత వేదిక. ప్రాచీన, ఆధునిక సంస్కృతి ప్రభావాలను నిరంతరం మేళవిస్తూ మీడియా, వినోద రంగాల్లో సహకారం, సాంస్కృతిక దౌత్యాన్ని ఈ నగరం ప్రోత్సహిస్తుంది" అని వివరించారు. అంతేకాకుండా "సాంకేతిక ప్రగతి, సామాజిక మార్పులో మీడియా పరిణామశీల పాత్రను స్పష్టం చేసే ఉద్యమంగా 'వేవ్స్-2025'ను పేర్కొనవచ్చు. అలాగే ఆవిష్కరణలకు తోడ్పడే ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పరచే దిశగా పెట్టుబడులను ప్రోత్సహించేందుకూ మహారాష్ట్ర నిబద్ధతతో కృషి చేస్తుంది" అని స్పష్టం చేశారు. 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ' ఏర్పాటును స్వాగతిస్తూ- "సామాజిక శ్రేయస్సుకు తోడ్పడే శక్తిగా మీడియా తన పాత్రను కొనసాగిస్తుందని, భవిష్యత్తుకు రూపమిచ్చేలా ప్రపంచ అనుసంధానానికి స్ఫూర్తినిచ్చే సాంకేతికత, సృజనాత్మకతల సమ్మేళనానికి దోహదం చేస్తుందని విశ్వసిస్తున్నాను" అని శ్రీ ఫడ్నవీస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

కేంద్ర సమాచార-ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ తన ముగింపు ఉపన్యాసంలో- ''సంయుక్త భాగస్వామ్యాలు, సహ-నిర్మాణం, వాణిజ్య విస్తరణకు 'వేవ్స్-2025' బాటలు వేస్తుంది. తద్వారా భారత సృజనాత్మక రంగంలో అంతర్జాతీయ మీడియా సంస్థలు మమేకమయ్యే వెసులుబాటు కల్పిస్తుంది" అని పేర్కొన్నారు. అదే సమయంలో "మీడియా, వినోద పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం సానుకూల వాతావరణం ఏర్పరుస్తుంది. అందులో భాగంగా వాణిజ్య సౌలభ్యం, సారాంశ స్థానికీకరణ, మౌలిక సదుపాయాల కల్పన తదితరాలకు గట్టి మద్దతునిస్తుంది'' అని భరోసా ఇచ్చారు.

సమాచార-ప్రసార శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు మాట్లాడుతూ- "యావత్ మీడియా, వినోద రంగానికి ప్రపంచంలోనే తొలి సమ్మిళిత వేదిక 'వేవ్స్'... సంప్రదాయ, భవిష్యత్ మీడియా మధ్య అంతరం తగ్గింపు, ప్రపంచ భాగస్వామ్యాల కూర్పు, సారాంశ సృష్టి, సాంకేతిక ఆవిష్కరణలు వగైరాల్లో సుసంపన్న భారత సాంస్కృతిక సంప్రదాయాలను మేళవించడమే మా లక్ష్యం" అని వివరించారు.

అర్థవంతమైన ప్రభావ సృష్టి లక్ష్యంగా బహుళ కార్యక్రమాలతో 'వేవ్స్" తొలి సంచికను నిర్వహిస్తున్నట్లు శ్రీ జాజు పేర్కొన్నారు. ఇందులో భాగంగా నిర్వహించే ప్రపంచ మీడియా చర్చలలో మంత్రులు, విధాన నిర్ణేతలు పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా తీసుకునే నిర్ణయాలు ఒక 'మార్గదర్శక విధాన పత్రం'గా 'వేవ్స్' డిక్లరేషన్ రూపంలో ప్రకటిత అవుతుందని తెలిపారు. అలాగే ఉన్నతస్థాయి మేధా మథనం(థాట్ లీడర్స్ ట్రాక్) పేరిట పరిశ్రమ నిపుణులతో విజ్ఞాన ఆదానప్రదాన గోష్ఠులు నిర్వహిస్తారని తెలిపారు. 'ఆవిష్కరణాత్మక కథన రీతి, కథలో లీనంచేసే అనుభూతి, గేమింగ్ రంగ వైవిధ్యం' తదితరాలు 'ప్రదర్శన' విభాగంలో మన ముందుంటాయని చెప్పారు. ఇక భారత మీడియా వారసత్వం, భవిష్యత్తును భారత్ పెవిలియన్ ప్రముఖంగా ప్రదర్శిస్తుంది. అలాగే 'వేవ్స్' బజార్ వ్యాపార నెట్‌వర్కింగ్ సౌలభ్యం కల్పిస్తుందని, మీడియా అంకుర సంస్థలకు 'వేవ్స్ ఎగ్జిలరేటర్' మార్గదర్శకత్వం వహించడమే కాకుండా నిధులవరంగానూ మద్దతిస్తుందని శ్రీ జాజు వివరించారు. అటుపైన 'వేవ్స్ కల్చరల్స్' కింద జాతీయ-అంతర్జాతీయ ప్రతిభను మేళవించిన విభిన్న ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు.

ముంబయిలో 2025 మే 1 నుంచి 4వరకూ నిర్వహించే 'వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్' (వేవ్స్)లో మీడియా, వినోదరంగాలకుగల రూపాంతరీకరణ శక్తిని ప్రతిబింబిస్తూ ఆయా రంగాల భాగస్వాములు పాల్గొంటారు. ఈ మేరకు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు, మీడియా నిపుణులు, కళాకారులు, విధాన నిర్ణేతలు, పరిశ్రమ భాగస్వాములు ఈ చారిత్రక కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు. నేటి డిజిటల్ శకం అవకాశాలతోపాటు సవాళ్లను కూడా మనముందు ఉంచుతోంది. కృత్రిమ మేధ, స్ట్రీమింగ్ విప్లవాలు, మేధా సంపత్తి హక్కులు, అవాస్తవ సమాచారం, మీడియా స్థిరత్వం వంటివి నేటి కీలక సమస్యలు. ఈ నేపథ్యంలో సాంస్కృతిక వైవిధ్యం, ఆవిష్కరణ, మీడియా వేదికలను సమాన ప్రాతినిధ్యంతో ప్రోత్సహించడం ద్వారా 'వేవ్స్-2025' పేరిట తొలిసారి నిర్వహిస్తున్న ఈ వినూత్న కార్యక్రమం వివిధ సమస్యలకు పరిష్కారాలను సూచించగలదు.

సారాంశ సృష్టి-విస్తృతిలో సృజనాత్మకత, సార్వజనీనత, బాధ్యతలతో కూడిన అత్యున్నత ప్రమాణాలను ఈ కార్యక్రమం ప్రస్ఫుటం చేస్తుంది. కథనాల్లో నైతికత, సముచిత ప్రాతినిధ్యం తదితరాల ఆవశ్యకతను స్పష్టీకరిస్తుంది.

సామరస్యమనే పట్టకం నుంచి ప్రపంచ వీక్షణ ద్వారా అర్థవంతమైన అనుబంధాలు, సహకార విస్తృతి, సాంస్కృతిక సమైక్యతలకు ప్రేరణనివ్వడం 'వేవ్స్-2025' ధ్యేయం. నేటి డిజిటల్ శకంలో ప్రపంచ దేశాలు, సంస్కృతులు, ప్రజానీకం మధ్య అతిపెద్ద ఏకీకరణ ఉత్ప్రేరకంగా మీడియా-వినోద పరిశ్రమ పాత్రను బలోపేతం చేయడంలో ఈ కార్యక్రమం కీలక ముందడుగు కాగలదు. ఉమ్మడి సమస్యలు, మానవాళికి ఎదురవుతున్న సవాళ్లు, భాగస్వామ్య అవకాశాలు, సహకార విస్తృతి-పురోగమనంపై దృష్టి సారిస్తూ ఐక్యతకుగల శక్తిని 'వేవ్స్' చాటిచెబుతుంది. సామరస్యం కోసం సరిహద్దులకు అతీతంగా అర్థవంతమైన సంభాషణలు-చర్చలను ప్రోత్సహించే వేదికగా 'వేవ్స్-2025ను సమున్నతంగా నిలిపేది ఈ దృక్పథమే.

'సృజనార్థిక వ్యవస్థ' (ఆరెంజ్ ఎకానమీ)లో 'వేవ్స్-2025'ను ఏకీకృతం చేయడం ద్వారా ఆర్థిక వృద్ధి, ఉద్యోగ సృష్టి దిశగా మీడియా, వినోద పరిశ్రమల సద్వినియోగంలో దాని కీలక పాత్ర స్పష్టమవుతోంది. సాంస్కృతిక ఆదానప్రదానం, ఐక్యతకు సృజనాత్మక పరిశ్రమలు శక్తిమంతమైన ఉపకరణాలు కాబట్టి, ఇది కచ్చితంగా ప్రపంచ సామరస్య లక్ష్య సాధనకు అనువైనదే.

ముంబయిలో 'వేవ్స్-2025' నిర్వహణ ద్వారా మేధామథన దిగ్గజాలకు ఇదొక సముచిత వేదిక అవుతుంది. వేగంగా మారుతున్న నేటి ప్రపంచంలో మీడియా పరిశ్రమ అతిపెద్ద ఏకీకరణ ప్రేరకంగా ఎలా ఉపయోగపడగలదో వారు ఈ సందర్భంగా చరిస్మృతిక దౌత్యంతోపాటు ప్రజలు, సంస్కృతులు, దేశాల మధ్య అంతరాలను తగ్గించడంలో ఈ రంగం శక్తిమంతమైన ఉత్ప్రేరకం కాగలదు.

# ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు బ్యాంకుల దేశవ్యాప్తంగా సమ్మె

## -యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ప్రకటించింది.

న్యూ దిల్లీ మార్చి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా సమ్మె కొనసాగుతుందని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (జఈఃజ) ప్రకటించింది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఏఃం)తో జరిగిన చర్చలు ఎలాంటి సానుకూల ఫలితాలను ఇవ్వకపోవడంతో సమ్మెపై నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అన్ని కేడర్లలో నియామకాలు, వారంలో ఐదురోజుల పని తదితర డిమాండ్లపై చర్చించేందుకు యూఎఫ్‌బీయూ సభ్యులు ఐబీఏను కలిశారు. ఆయా డిమాండ్లపై ఎలాంటి సానుకూల నిర్ణయం తీసుకోలేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ (ఔఅఃఇ) ప్రధాన కార్యదర్శి ఎల్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. తొమ్మిది బ్యాంక్ ఉద్యోగ సంఘాలతో కూడిన యూఎఫ్‌బీయూ ఇప్పటికే డిమాండ్లపై సమ్మె ప్రకటించింది.ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగి, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలనే డిమాండ్ సైతం ఉన్నది. ఆర్థిక సేవల విభాగం (ఆఈూ) ఇటీవలి సూచనలను ఉపసంహరించుకోవాలని సైతం యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తున్నది. ఈ ఇన్‌స్ట్రక్షన్స్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయని, ఉద్యోగులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆరోపించారు. గ్రాట్యూటీ చట్టాన్ని సవరించాలని, పరిమితిని రూ.25లక్షలకు పెంచాలని, ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తున్నది.

యునైటెడ్ ఫోర్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్‌లో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఃఇం), ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ (ఏఃబఅ), నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ (ఔఅఃఇ), ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏఃఆం) ప్రధాన బ్యాంకుల సంఘాలు ఉన్నాయి.

# అనురాగ్ యూనివర్సిటీ బ్రాండ్ అంబాసిడర్‌గా విజయ్ దేవరకొండ



హైదరాబాద్, మార్చి 14, (ఎక్స్ ప్రెస్ న్యూస్ );చఅనురాగ్ విశ్వవిద్యాలయం, తెలంగాణా యొక్క మొట్టమొదటి ప్రైవేట్ విశ్వవిద్యాలయం తన వార్షిక దినోత్సవం 'సినర్జీ 2ఐ25'ని గురువారం రాత్రి నగరంలోని వెంకటాపూర్‌లోని తన క్యాంపస్‌లో జరుపుకుంది. ఈ వేడుకకు సినీ నటుడు, యూత్ ఐకాన్ విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజయ్ దేవరకొండతో వైబ్రాన్స్ అనుభూతి చెందేందుకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.మీ విశ్వవిద్యాలయం, దాని పనితీరు మరియు విజయాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి కాబట్టి నేను మీకు ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించుకున్నాను అని విజయ్ దేవరకొండ పది వేల మందికి పైగా గుమిగూడిన విద్యార్థులు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.నేను బయటి ప్రపంచానికి మీ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రాతినిధ్యం వహిస్తాను. అనురాగ్ యూనివర్శిటీ తెలంగాణకు గర్వకారణమని, ఇది రాష్ట్రంలోని మొట్టమొదటి ప్రైవేట్ విశ్వవిద్యాలయమని నటుడు ప్రకటించారు. మీ కలలను తెలుసుకోవడానికి, మీ ఆకాంక్షలను, మీ కథలను వినడానికి నేను ప్రతి సంవత్సరం ఇక్కడికి వస్తాను మరియు నేను మీ ప్రశ్నలను తీసుకుంటాను మరియు నేను చేయగలిగిన విధంగా వాటికి సమాధానం ఇస్తాను. అర్జున్ రెడ్డిలో నటించినప్పుడు నేనెవరో ఎవరికీ తెలియదు. నాకు లభించిన ప్రేమ మరియు మద్దతు మీలాంటి విద్యార్థుల నుండి మాత్రమే. వారు నన్ను ఉత్సాహపరిచారు, నాకు మద్దతు ఇచ్చారు, ప్రోత్సహించారు. నాకు ఉన్న విద్యార్థుల అనుబంధాన్ని నేను మర్చిపోలేను. ఇప్పుడు మిమ్మల్ని ప్రోత్సహించడం, కొత్త శిఖరాలను అధిరోహించేలా ప్రేరేపించడం నా బాధ్యత అని ఆయన ప్రకటించారు.మీకు ఎలాంటి కష్టాలు వచ్చినా మీరు వాటిని అధిగమించి ముందుకు వెళ్లాలని మీరందరూ నాకు వాగ్దానం చేయాలని నేను కోరుకుంటున్నాను, మీరు కష్టపడి కష్టపడతారు, మీ కలలను సాధిస్తారు, మీ తల్లిదండ్రులు మరియు అనురాగ్ విశ్వవిద్యాలయం మీ గురించి గర్వపడేలా మీరు చేయాలి. నేను యాక్టింగ్‌ని సీరియస్‌గా తీసుకున్నాను మరియు కెరీర్‌గా దృష్టి పెట్టాను మరియు మీ ప్రేమతో నటుడిగా మారగలిగాను. నేను చేయగలిగితే, మీరు కూడా చేయగలరు. నిర్భయమైన కలలు కనేవారిగా ఉండండి. మీరు మీ 100% ఇవ్వండి, ప్రపంచంలోని అత్యుత్తమమైనవి మీ వద్దకు వస్తాయి, అని ఆయన ప్రేక్షకులను ప్రేరేపించాడు, వారు గాలిలో ప్రతిధ్వనించే ఈలలు మరియు చీర్స్‌తో ప్రతిస్పందించారు.అనురాగ్ గ్రూప్ చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విజయ్ దేవరకొండ తెలంగాణ ముద్దుబిడ్డ అని, యూత్ ఐకాన్ అని, కష్టానికి ప్రతీక అని అన్నారు. మీరందరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలి. నటుడి ప్రయత్నాలన్నింటికి విద్యార్థులు సహకరిస్తారని ఆయన హామీ ఇచ్చారు. అనుభవజ్ఞుడైన విద్యావేత్త, శ్రీ రెడ్డి అనురాగ్ విశ్వవిద్యాలయాన్ని భారతీయ విద్యారంగంలో లెక్కించదగిన పేరుగా మార్చడంలో వాటాదారులందరి సహాయాన్ని కోరారు . యూనివర్శిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ అనురాగ్ మాట్లాడుతూ, నటుడు యువకుడి హృదయ స్పందన, విజయవంతమైన హీరో, నిర్మాత, ఫ్యాషన్ బ్రాండ్ యజమాని, క్రీడా ఔత్సాహికుడు, వాలీబాల్ జట్టు సహ యజమాని మరియు వివిధ మానవతా కారణాలకు మద్దతు ఇస్తున్నాడు. ఆయన కొత్త ఆలోచనలు మరియు సంచలనాత్మక ఆవిష్కరణలను అన్వేషించడం పట్ల మక్కువ కలిగి ఉన్నాడు.


## ఆహ్వానం

**తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం** (రి.నెం.569/16)

అరసం జాతీయ అధ్యక్షులు

**శ్రీ పెనుగొండ లక్ష్మీనారాయణ గారు**

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన సందర్భముగా..

**ఆత్మీయ సన్మాన సభ**

తేదీ 15. 03. 2024 శనివారం, సాయంత్రం 5. గంటలకు
వేదిక : రవీంద్ర భారతి, మినీ కాన్ఫరెన్స్ హాల్, మొదటి అంతస్తు, హైదరాబాద్

| | | |
|---|---|---|
| స్వాగతం | : | శ్రీ కె వి ఎల్, కార్యనిర్వాహక కార్యదర్శి, అరసం |
| సభాధ్యక్షులు | : | ఆచార్య యస్.వి. సత్యనారాయణ, అధ్యక్షులు, పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం |
| ముఖ్య అతిథి | : | డా.ఏటుకూరి ప్రసాద్, సంపాదకులు, నవచేతన పబ్లిషింగ్ హౌజ్ |
| గౌరవ అతిథి | : | శ్రీ చాడ వెంకటరెడ్డి, రచయిత, మాజీ శాసన సభ్యులు |
| విశిష్ట అతిథి | : | శ్రీ రియాజ్, చైర్మన్, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయం పరిషత్ |
| | | ( డా.పల్లేరు వీరస్వామి రచన వీక్షణాలు వ్యాస సంపుటిని ఆవిష్కరిస్తారు ) |
| సందేశకులు | : | శ్రీ జూలూరు గౌరీశంకర్, పూర్వ అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమి |
| | : | శ్రీ వేల్పుల నారాయణ, జాతీయ సహాయ కార్యదర్శి అరసం |
| | : | శ్రీ ఆర్వీ రామారావు, అరసం తెలంగాణ గౌరవాధ్యక్షులు |
| | : | డా.మామిడి హరికృష్ణ, సంచాలకులు, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ |
| | : | డా. నామోజు బాలాచారి, కార్యదర్శి, తెలంగాణ సాహిత్య అకాడమి |
| | : | శ్రీ వల్లూరి శివప్రసాద్, ప్ర.కార్యదర్శి,అరసం.ఆం.ప్ర.రాష్ట్రం |
| | : | డా.కోయి కోటేశ్వరరావు, ప్రముఖ సాహితీవేత్త,విమర్శకులు |
| వందన సమర్పణ | : | శ్రీ గడ్డమీది చంద్రమోహన్ గౌడ్, ప్ర.కార్యదర్శి, హైదరాబాద్ మహానగరం |

నిర్వహణ కమిటీ

డా. పల్లేరు వీరస్వామి, అధ్యక్షులు, 9441602605, నాగభూషణం, డి.కమలారెడ్డి, కార్యదర్శి, నిధి, కమిటీ ఉపాధ్యక్షులు, సోమశిల తిరుపాల్

అందరూ ఆహ్వానితులే..


# ప్రభుత్వ ఏజీపీగా నియమితులైన గీతా వనజాక్షి

హైదరాబాద్, మార్చి 14: ఓ దళిత కుటుంబంలో పుట్టిన మహిళ ఉన్నత చదువులు చదివి, న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాద వృత్తిలోనికి అడుగు పెట్టింది. గత కొన్నేండ్లుగా న్యాయవాది వృత్తిలో కొనసాగుతూ గత పదేండ్ల క్రితం రాజకీయాల్లోకి వచ్చిన ఆమె సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం ఏజీపీగా నియమితులై చేవెళ్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో తమ వృత్తిని కొనసాగించనున్నారు.

మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని పెద్దమంగళారం గ్రామానికి చెందిన గీతావనజాక్షి గత కొన్నేండ్లుగా న్యాయవాది వృత్తిని కొనసాగించుకుంటూ వస్తున్నారు. ఒక వైపు న్యాయవాద వృత్తిని కొనసాగించుకుంటూనే రాజకీయంగా అవకాశం రావడంతో గత పదేండ్ల క్రితం గ్రామానికి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఒక వైపు న్యాయవాద వృత్తిని కొనసాగిస్తూ మరో వైపు సర్పంచ్ బాధ్యతలు నిర్వహించి ప్రజలకు సేవలు అందించారు. ఏజీపీ పోస్టుకు దరఖాస్తు చేసుకోవడంతో ఆమె ఎంపికయ్యారు. చేవెళ్లలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టుతో పాటు ఇతర కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడర్‌గా ఆమెను నియమిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

చేవెళ్ల కోర్టులో 3 సంవత్సరాల పాటు ప్రభుత్వం తరపున సివిల్ కేసులకు సంబంధించి ఆమె వాదించనున్నారు. ఓ దళిత కుటుంబంలో పుట్టి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏజిపిగా నియమితులు కావడంతో గ్రామస్తులు ఆమెకు ప్రశంసలు కురిపించారు. గ్రామస్తులు సన్మానాలు చేసి ఆమెను అభినందించారు.

# శ్రీవారి కల్యాణానికి చంద్రబాబుకు ఆహ్వానం ..



తిరుపతి, మార్చి 14:తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీనివాస కల్యాణానికి రావాలసిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు కి టిటిడి ఆహ్వానించింది.. టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు నేడు ఉండవల్లి లో సిఎం నివాసానికి వెళ్లి ముఖ్యమంత్రికి స్వయంగా ఆహ్వాన పత్రికను అందజేశారు.. అమరావతిలోని వెంకటపాలెంలో రేపు జరగనున్న శ్రీనివాస కల్యాణం కార్యక్రమానికి రావాలని కోరారు. వెంకటపాలెంలో నిర్వహిస్తున్న శ్రీనివాస కల్యాణం ఏర్పాట్ల గురించి నాయుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయనకు చంద్రబాబు సూచించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు స్వామివారి ప్రసాదం అందజేశారు. కాగా, చంద్రబాబును కలిసిన వారిలో టీటీడీ పాలకమండలి సభ్యులు, టీటీడీ ఈవో, జేఈవో కూడా ఉన్నారు.

# తేనెటీగల దాడిలో నలుగురికి గాయాలు

కరీంనగర్, మార్చి 14: మోటర్ బైకులపై వెళ్తున్న వారిపై మార్గమధ్యంలో తేనెటీగలుజరిపిన దాడిలో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. 108 సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాడికల్ గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన దుబ్బాక నరసయ్య అతని భార్య రజిత, కుమార్తె సమ్మెట శ్రీజ, అల్లుడు సమ్మెట మహేందర్ కలిసి రెండు బైకులపై నల్లగొండ జాతరకు బయలుదేరారు. మార్గమధ్యంలో గట్టు దుద్దెనపల్లి కాల్వ వద్దకు రాగానే ఒక్కసారిగా తేనెటీగల గుంపు బైక్‌పై వెళ్తున్న వారిపై దాడి చేసింది.

ఈ ఘటనలో నరసయ్య, మహేందర్‌కు తీవ్ర గాయాలు కాగా, రజిత, శ్రీజకు స్వల్ప గాయాలు అయ్యాయి. అటుగా వెళ్తున్న ప్రయాణికులు 108 కి సమాచారం ఇవ్వడంతో 108 ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, పైలెట్ నర్రా సదన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అందించారు. అనంతరం హుజురాబాద్ ప్రభుత్వ దవఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రాబోయే ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను గట్టిగానే కోత

## -ఎస్బీఐ రిసెర్చ్ ఎకోరాప్ తమ తాజా నివేదికలో అంచనా

న్యూఢిల్లీ, మార్చి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: రాబోయే ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను గట్టిగానే కోత పెట్టవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ ఎకోరాప్ తమ తాజా నివేదికలో అంచనా వేసింది. ఈ ఏడాది ఏప్రిల్, జూన్, అక్టోబర్ నెలల్లో జరిగే ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల చొప్పున మొత్తం 75 బేసిస్ పాయింట్లు తగ్గించే వీలుందని చెప్తున్నది. గత నెల జరిగిన ద్రవ్యసమీక్షలో దాదాపు ఐదేండ్ల తర్వాత రెపోరేటును ఆర్బీఐ పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. అంతకుముందు 2020 మే నెలలో చివరిసారిగా తగ్గించారు. ఇప్పుడు రెపోరేటు 6.25 శాతంగా ఉన్నది. కరోనాతో దిగాలుపడిన దేశ ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపర్చేందుకు వడ్డీరేట్లను పెద్ద ఎత్తున తగ్గిస్తూపోయిన ఆర్బీఐ.. ఆ తర్వాత ద్రవ్యోల్బణం అదుపు పేరిట వరుసగా పెంచుతూపోయింది. దీంతో 6.50 శాతానికి చేరింది. అయితే వచ్చే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు తగ్గుతాయన్న సంకేతాలను అప్పటి ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇచ్చారు. అందుకు తగ్గట్టే దాస్ తర్వాత వచ్చిన కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా.. ఫిబ్రవరిలో చేపట్టిన తన మొదటి ద్రవ్యసమీక్షలోనే 25 బేసిస్ పాయింట్లు తగ్గించారు. ఈ క్రమంలో వచ్చే ఏప్రిల్, జూన్ ద్రవ్యసమీక్షల్లోనూ వడ్డీరేట్లు 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గవచ్చని, ఆగస్టులో విరామం ఇచ్చి అక్టోబర్ సమీక్షలో మళ్లీ 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ అంచనా వేస్తున్నది. ఇలా ఈ ఏడాది కనీసం 75 బేసిస్ పాయి?ంట్లైనా రెపోరేటు తగ్గుతుందన్న విశ్వాసాన్ని వెలిబుచ్చుతున్నది.

4.7 శాతానికి ద్రవ్యోల్బణం

ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తుండటం వడ్డీరేట్ల కోతలకు కలిసొస్తున్నదని ఎస్బీఐ రిసెర్చ్ చెప్తున్నది. ఈ జనవరి-మార్చిలో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 3.9 శాతానికి తగ్గవచ్చని, మొత్తం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) 4.7 శాతానికి పరిమితం కావచ్చని పేర్కొంటున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) సైతం 4-4.4 శాతం శ్రేణిలోనే ఉండవచ్చంటున్నది. దీంతో ఆర్బీఐ ఆమోదయోగ్య స్థాయిలోనే ద్రవ్యోల్బణం గణాంకాలుండటం వల్ల వడ్డీరేట్ల కోతలను ఇంకా ఆశించవచ్చని అంటున్నది. ఈ ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం ఏడు నెలల కనిష్ఠాన్ని తాకుతూ 3.6 శాతంగా నమోదైన సంగతి విదితమే. ఆహారోత్పత్తులు, శీతల పానీయాలు, కూరగాయల ధరలు తగ్గడమే ఇందుకు కారణమని కేంద్ర ప్రభుత్వం చెప్తున్నది.

బ్యాంకులపైనే ఆధారం

ఆర్బీఐ రెపోరేటును తగ్గించినా.. దానికి అనుగుణంగా బ్యాంకులు తామిచ్చే రుణాలపై వడ్డీరేట్లను తగ్గించకపోతే రుణగ్రహీతలపై భారం అలాగే ఉంటుందని, మార్కెట్‌లో కొనుగోలు శక్తి పెరగదని నిపుణులు చెప్తున్నారు. ఆర్బీఐ కూడా ఇటీవలికాలంలో ఇదే ఆందోళనను వ్యక్తం చేస్తూ వడ్డీరేట్ల తగ్గింపు ప్రయోజనాన్ని కస్టమర్లకు ఇవ్వాలని తరచూ సూచిస్తున్నదీ చూస్తూనే ఉన్నాం. రుణాలపై వడ్డీరేట్లు తగ్గితే ఈఎంఐల భారం దిగుతుంది. ఇది రియల్టీ, ఆటో, కన్స్యూమర్ గూడ్స్ తదితర రంగాల్లో సేల్స్‌ను పెంచుతుంది. మొత్తానికి వచ్చే ఆర్బీఐ ద్రవ్యసమీక్షలపై అటు రుణగ్రహీతలు, ఇటు వ్యాపార-పారిశ్రామిక వర్గాలకు, మరోవైపు బ్యాంకులకు పెద్ద ఎత్తునే అంచనాలున్నాయని చెప్పవచ్చు.

కోతలకు ట్రంప్ సెగ

దేశీంగా ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చినా ఆర్బీఐకి వడ్డీరేట్ల తగ్గింపునకు మరో అడ్డంకి ట్రంప్ రూపంలో వచ్చిపడుతున్నది. అంతర్జాతీయ వాణిజ్యంలో సుంకాల పోరుకు కాలుదువ్వుతున్న అగ్రరాజ్యాధినేత.. భారత్‌పైనా వచ్చే నెల నుంచి అధిక సుంకాలు వడుతాయని హెచ్చరిస్తున్నది తెలిసిందే. ఇదే జరిగితే అమెరికా నుంచి దిగుమతయ్యే వస్తూత్పత్తుల రేట్లు అమాంతం పెరగడం ఖాయమే.

# ప్లాట్‌ఫామ్-రైలు మధ్యలో ఇరుక్కుపోయిన వ్యక్తి.. కాపాడిన కానిస్టేబుల్

నల్గొండ, మార్చి 14:కదులుతున్న రైలు ఎక్కబోయి కాలు జారడంతో ఓ వ్యక్తి ప్లాట్‌ఫామ్-రైలు మధ్యలో ఇరుక్కుపోయాడు. రైల్వే కానిస్టేబుల్ అప్రమత్తతో ప్రమాదం తప్పి వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. రైల్వే స్టేషన్ లోని సీసీ కెమెరాలో రికార్డైన ఈ దృశ్యం సోషల్ మీడియాతో వైరల్ అయింది. ఈ నెల 12వ తేదీ రాత్రి 8 గంటల ప్రాంతంలో భువనగిరి రైల్వే స్టేషన్‌లో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

జగదీశ్ అనే ప్రయాణికుడు నిజామాబాద్ వెళ్లేందుకు తన కూతురు అశ్విని, స్నేహితుడు శ్రీనివాస్‌తో కలిసి ఈ నెల 12వ తేది రాత్రి 8 గంటల 10 నిమిషాలకు భువనగిరి రైల్వే స్టేషన్‌కు వచ్చాడు. నిజామాబాద్ వెళ్లే కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలు అప్పటికే ప్లాట్ ఫారంపైకి వచ్చి కదులుతుంది. రైలును అందుకునేందుకు జగదీశ్ పరుగు తీశాడు. రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారడంతో ప్లాట్‌ఫామ్-రైలు మధ్య చిక్కుకుపోయాడు. అక్కడే ఉన్న రైల్వే కానిస్టేబుల్ అది చూడడంతో వెంటనే స్పందించి జగదీశ్‌ను ప్లాట్‌ఫామ్ మధ్య నుంచి పైకి లేపాడు. దీంతో జగదీశ్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. కానిస్టేబుల్ సమయస్ఫూర్తికి రైల్వే అధికారులు, ప్రయాణికులు అభినందనలు తెలిపారు.

# మద్యం మత్తులో కారు డ్రైవ్ చేసి స్కూటీని ఢీకొట్టిన వ్యక్తి.. మహిళ మృతి, నలుగురికి గాయాలు



అహ్మదాబాద్, మార్చి 14: ఒక యువకుడు మద్యం మత్తులో కారు డ్రైవ్ చేశాడు. వేగంగా స్కూటీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఒక మహిళ మరణించింది. మరో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గుజరాత్‌లోని వడోదరలో ఈ సంఘటన జరిగింది. గురువారం రాత్రి కరేలిబాగ్ ప్రాంతంలో వేగంగా దూసుకెళ్లిన కారు స్కూటీని ఢీకొట్టింది. స్కూటీపై ప్రయాణించిన ఇద్దరు మహిళల్లో ఒకరు మరణించారు. మృతురాలిని హేమాలిబెన్ పటేల్‌గా గుర్తించారు. 12 ఏళ్ల జైని, 35 ఏళ్ల నిషాబెన్‌తో పాటు పదేళ్ల బాలిక, 40 ఏళ్ల వ్యక్తి ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, ఈ ప్రమాదంలో ఆ కారు ముందు భాగం ధ్వంసమైంది. ఈ సంఘటన తర్వాత మద్యం మత్తులో ఉన్న కారు డ్రైవర్ కిందకు దిగాడు. 'మరో రౌండ్, మరో రౌండ్', 'ఓం నమః శివాయ' అని రోడ్డుపై అరిచాడు. కొందరు వ్యక్తులు అతడ్ని పట్టుకుని దాడి చేశారు. అక్కడకు చేరుకున్న పోలీసులకు ఆ వ్యక్తిని అప్పగించారు. కారు డ్రైవ్ చేసిన వ్యక్తిని రక్షిత్ రవీష్ చౌరాసియాగా గుర్తించారు. ఎంఎస్ యూనివర్సిటీలో లా విద్యార్థి అని తెలుసుకున్నారు. మరోవైపు ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. కారు డ్రైవర్, అందులోని మరో వ్యక్తి మద్యంతో పాటు డ్రగ్స్ ఏమైనా సేవించారా అన్నది దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# 6నెలల్లో ఇంటిగ్రేటెడ్ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్- టీజీ భరత్




కర్నూలు, మార్చి 14 : ఆరు నెలల్లో ఇంటిగ్రేటెడ్ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులోకి తేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం పత్తికొండ మండలం, దూదేకొండ రెవెన్యూ గ్రామం, కోతిరాళ్ళ గ్రామ పంచాయతీ వద్ద రూ.11కోట్లతో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు మంత్రి భూమిపూజ నిర్వహించి శిలాఫలకం ఆవిష్కరించారు.

ఈసందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కర్నూలు ఎంపీ, పత్తికొండ ఎంఎల్ఏ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి కోరగా, వెంటనే అందుకు సంబంధించిన పనులు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. ఆ మేరకు ఈ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు కోసం నిధులు పుష్కలంగా ఉన్నాయని, ఈ ప్రాజెక్టు ఏర్పాటు 6 నెలల్లో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ, కాంట్రాక్టర్ లను ఆదేశించారు. యూనిట్ స్థాపన త్వరగా అయితే ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి విచ్చేసే అవకాశాలు ఉన్నాయన్నారు.

ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు రూ.11 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. వీటి ద్వారా 32మందికి ప్రత్యక్ష ఉపాధి, 100మందికి పరోక్ష ఉపాధి కల్పన ఉంటుందన్నారు. టొమాటో కెచప్, టొమాటో పేస్ట్, టొమాటో పికిల్ లాంటి ఉత్పత్తులు తయారు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏ రకమైన బాటిల్ లో అయినా కెచప్ ఒకటే రకంగా ఉంటుందని ఇక్కడ టొమాటో పంట పండించే రైతులతో మాట్లాడి ప్రత్యేకమైన జిన్ తో టొమాటో పంట పండిస్తే అదే రకమైన కెచప్ లాగా ఉండడంతో పాటు నాణ్యత కూడా ఉండడంతో సేల్ చేసుకునే దానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ డా.గెద్దం శేఖర్ బాబు, వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, పత్తికొండ ఆర్డీఓ భరత్, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, తుగ్గలి నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శంకర్ రావు తత్వావాడి జీ మృతికి ప్రధానమంత్రి సంతాపం

న్యూఢిల్లీ, మార్చి 14:డాక్టర్ శంకర్ రావు తత్వావాడి జీ మృతికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు సంతాపం తెలిపారు. జాతి నిర్మాణం మరియు భారతదేశ సాంస్కృతిక పునరుజ్జీవనానికి డాక్టర్ శంకర్ రావు తత్వావాడి జీ చేసిన విస్తృత కృషికి ఆయన చిరస్మరణీయుడని శ్రీ మోదీ పేర్కొన్నారు. ''భారతదేశంలో మరియు విదేశాలలో అనేక సందర్భాల్లో ఆయనతో సంభాషించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన సైద్ధాంతిక స్పష్టత మరియు జాగ్రత్తగా పనిచేసే శైలి ఎల్లప్పుడూ ప్రత్యేకంగా నిలిచి ఉంటాయి" అని శ్రీ మోదీ జోడించారు.

"డాక్టర్ శంకర్ రావు తత్వావాడి జీ మరణం బాధాకరం. జాతి నిర్మాణం మరియు భారతదేశ సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఆయన చేసిన విస్తృత కృషికి ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారు. ఆయన ఖీూా కి తనను తాను అంకితం చేసుకుని, దాని ప్రపంచవ్యాప్త విస్తరణను మరింతగా విస్తరించడం ద్వారా తనదైన ముద్ర వేశారు. ఆయన ఒక విశిష్ట పండితుడు కూడా, యువతలో విచారణ స్ఫూర్తిని ఎల్లప్పుడూ ప్రోత్సహించేవారు. విద్యార్థులు మరియు పండితులు ఃఊఇ తో ఆయన అనుబంధాన్ని ప్రేమగా గుర్తుచేసుకుంటారు. ఆయన వివిధ అభిరుచులలో సైన్స్, సంస్కృతం మరియు ఆధ్యాత్మికత ఉన్నాయి.

భారతదేశంలో మరియు విదేశాలలో అనేక సందర్భాల్లో ఆయనతో సంభాషించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన సైద్ధాంతిక స్పష్టత మరియు ఖచ్చితమైన పని శైలి ఎల్లప్పుడూ ప్రత్యేకంగా నిలిచాయి.

# బకాయి కట్టలేదని బ్యాంకు వేధింపులు..

వరంగల్, మార్చి 14:తీసుకున్న పంట రుణం కట్టకపోతే భూమిని వేలం వేస్తామని బ్యాంకు అధికారులు పదేపదే వేధిస్తున్నారని బ్యాంకు అధికారులు పంపించిన నోటీసులతో పంట పొలంలో నిరసన తెలిపిన తన ఆవేదన వ్యక్తం చేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం జయపురం గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు మందుల యాకుబ్ తెలిపిన వివరాల ప్రకారం..

మరిపెడలోని డిసిసిబి బ్యాంకులో మార్టు గేజ్ లోను కింద తన వ్యవసాయ భూమిని తనఖా పెట్టి రూ.5లక్షలు తీసుకోగా 2023 లో రెండు లక్షలు చెల్లించాడు. మళ్ళీ 2024లో రూ.3లక్షలు చెల్లించాడు. ఇప్పుడు మళ్ళీ రూ.2.90వేలు బకాయి ఉన్నావని తీసుకున్న రుణం చెల్లించాలని చెల్లించకపోతే భూమిని వేలం వేస్తామని నోటీసులు పంపినట్లు తెలిపారు.

అదే డీసీసీబీ బ్యాంకులో క్రాప్ లోను కూడా తీసుకున్నానని ప్రభుత్వం మాఫీ చేసిన క్రాఫ్ లోన్ జాబితాలో పేరు రాలేదని ఇప్పటివరకు రుణమాఫీ కాలేదని ఎందుకు రాలేదని ప్రశ్నించడంతో సంబంధిత బ్యాంకు అధికారులు బ్యాంకులో అప్పుందని తీర్చకుంటే భూమిని వేలం వేస్తామని నోటీసులు పంపించారని ఆవేదన వ్యక్తం చేస్తూ పంట పొలంలో తన ఆవేదన వ్యక్తం చేశారు.

నర్సింహులపేట మండలంలో దాదాపు ఇప్పటి వరకు 20 మంది రైతులకు బ్యాంకు అధికారులు నోటీసులు ఇదే మాదిరిగా పంపారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

# హోలీ సంబరాలలో కలెక్టర్ క్రాంతి వల్లూరు.



సంగారెడ్డి మార్చి 14 (నేటి నిజం ప్రతినిధి)జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం హోలీ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

ఈ వేడుకలను రెవెన్యూ కార్యాలయంలో సానుకూల ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (టి.జి.ఆర్.ఎస్.ఏ) అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ, ఇలాంటి వేడుకలు ఉద్యోగుల మధ్య స్నేహభావాన్ని పెంచటవే కాకుండా, వాతావరణాన్ని తీసుకువస్తాయి అని అన్నారు. రెవెన్యూ ఉద్యోగులు, ఇతర శాఖల అధికారులు హోలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

రంగులలో తేడా లేకుండా అందరూ కలిసి ఆనందించడమే హోలీ పండుగ ప్రత్యేకత అని వారు తెలియజేశారు. రంగుల జల్లులో ఉద్యోగులంతా మమేకమయ్యారు.

# మహిళల సమానత్వం ఇంటి నుండే ప్రారంభం కావాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

-అమ్మాయిల చదివు ఇంటికి వెలుగు.
-మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం చదువు.
-సమాజంలో మహిళలకు సమాన అవకాశాల కల్పనకు కృషి.
-విద్య, ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలి.

నంగారెడ్డి మార్చి 07(నేటి నిజం ప్రతినిధి)మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని, ఇంట్లో మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు .అనంతరం సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల సమానత్వం మన ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు. ఇంట్లో ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగా చూడాలని సమానంగా చదివించాలని సూచించారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు . మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు.

సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి ,రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారు.

చదువే మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం:

అమ్మాయిలు చదువు ఆ కుటుంబానికి వెలుగును ఇస్తుందని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛను ఇస్తూ మంచి విద్యను అందించాలని కలెక్టర్ సూచించారు. కేజీబీవీ , గురుకుల పాఠశాలలో వసతి గృహాలలో చదువుతున్న బాలికల భవిష్యత్తు కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా పెంచాలన్నారు బాల్యం నుంచే ఇంట్లో సమానత్వం పెంపొందించాలన్నారు. మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా విలువలు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు.

ఉద్యోగ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరగాలి:

ప్రభుత్వ ,ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ మహిళల సంఖ్య ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యులకు ప్రోత్సాహం చాలా అవసరం అన్నారు. పనిచేస్తున్న ప్రదేశాలలో మహిళలకు సరైన గౌరవం భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో మహిళలకు పోషకాహారం అందిస్తుంది అన్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు బాలికలకు సరైన పోషకాహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు పోషకాహార లోపం కారణంగా మహిళలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం వారికి సరైన పోషకాహారం అందించేలా అంగన్వాడి కేంద్రాల ద్వారా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అనేక రకాల ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నదని అన్నారు.మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం, ఉద్యోగ అవకాశాలు, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో మహిళలకు ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ కోసం జననీ సురక్ష యోజన మహిళా సాధికారత కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు .మహిళా సాధికారత కోసం సమాజం ,ప్రభుత్వం కలిసి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తెలియని వ్యక్తి మృతి

ఘట్‌కేసర్, మార్చి 14 : గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీ నగర్ బ్రిడ్జి వద్ద గురువారం రాత్రి జరిగింది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి ఎన్ఎఫ్ సీ నగర్ సమీపంలోని బ్రిడ్జిపై నడుచుకుంటూ వెళుతున్న గుర్తుతెలియని వ్యక్తిని వెనుకాల నుండి వేగంగా వచ్చిన వాహనం డీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. శవాన్ని పంచనామా జరిపి పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ దవాఖానకు తరలించినట్లు చెప్పారు. మృతిని వివరాలకు ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712662705 నెంబర్ సంప్రదించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో 'గోటి తలంబ్రాల సేవ'

హైదరాబాద్, మార్చి 14: భద్రాచలంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవానికి భక్తులు భక్తి పూర్వకంగా సమర్పించుకునే కోటి గోటి తలంబ్రాల సేవ మోడల్ కాలనీ కమ్యూనిటీ హాల్లో భక్తిశ్రద్ధలతో జరిగింది. భద్రాచలం నుండి వచ్చిన వడ్లను భక్తులు తమ గోటితో వలిచి తలంబ్రాలుగా చేసి స్వామివారికి సమర్పిస్తారు. సనత్ నగర్‌కు చెందిన సనాతన ధర్మ బాల సంస్కరణ సమితి ఆధ్వర్యంలో భద్రాచలంలో శ్రీరాముల వారికి జరిగే కళ్యాణోత్సవానికి "గోటి తలంబ్రాలు" సిద్ధం చేసే బృహత్తర కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం మోడల్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు.

ఈ కోటి కోటి తలంబ్రాల సేవకు చిన్న పెద్ద



అని తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భద్రాచలం నుండి వచ్చిన వడ్లను తారక నామం పట్టిస్తూ గోటితో వలిచిన బియ్యాన్ని స్వామి వారి కల్యాణోత్సవానికి ఉపయోగించే తలంబ్రాలుగా వీటిని సిద్ధం చేయడం జరుగుతుందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

ఆహ్వానం
కుసుమ ధర్మన్న కళాపీఠం
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
సంయుక్త ఆధ్వర్యంలో
కుసుమ ధర్మన్న గారి జయంతి సందర్భంగా
కుసుమ ధర్మన్న స్మారక జాతీయ జీవనసాఫల్య పురస్కారాల ప్రదానం
"కుసుమ ధర్మన్న రచనలు - సాహితీ సమాలోచన" &
"కుసుమ ధర్మన్న కవనభేరి" పుస్తకాల ఆవిష్కరణ మహోత్సవం
తేది : 16-03-2025, ఆదివారం, ఉ|| 9.30 గంటలకు
వేదిక : రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్, హైదరాబాద్
పురస్కార గ్రహీతలు
ప్రజావాగ్గేయకారులు, కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత
శ్రీ గోరేటి వెంకన్న, శాసనమండలి సభ్యులు
సభాసామ్రాట్, కళారత్న, ప్రఖ్యాత కవి
డా|| బిక్కి కృష్ణ, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు
ఉ|| 9.30 ని||ల నుండి మ|| 1 గంట వరకు
ముఖ్య అతిథి : పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, మాజీ చైర్మన్, ఆం.ప్ర. సాహిత్య అకాడమీ
సభాధ్యక్షులు : డా|| కోయి కోటేశ్వరరావు, తెలుగుశాఖ అధ్యక్షులు, ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాద్.
విశిష్ట అతిథులు : శ్రీ కె.శ్రీనివాస్, ఆంధ్రజ్యోతి దినపత్రిక పూర్వ ఎడిటర్
డా|| జల్లి విద్యాధర్, విశ్రాంత ఐ.ఆర్.ఎస్. అధికారి
డా|| తరపట్ల సత్యనారాయణ, నన్నయ్య విశ్వవిద్యాలయం, రాజమండ్రి
డా|| ర్యాలి శ్రీనివాస్, తెలుగు శాఖ అధ్యక్షులు, వి.ఎస్.ఎమ్.కళాశాల, రాంచంద్రాపురం
ఆత్మీయ అతిథులు : ఆచార్య టి.గౌరీశంకర్, పూర్వ రిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయం
శ్రీ బైసా దేవదాస్, నేటినిజం పత్రిక సంపాదకులు
నిర్వహణ
డా|| రాధా కుసుమ
కుసుమ ధర్మన్న కళాపీఠం చైర్‌పర్సన్
99892 41319
సమన్వయం
బడేసాబ్ పి.
కుసుమ ధర్మన్న కళాపీఠం కార్యదర్శి

